


ప్రతి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

శుక్రవారం 12 డిసెంబర్ 2025 - పేజీలు 11


## మాచర్ల కోర్టులో లొంగిపోయిన

# పిన్నెల్లి బ్రదర్స్

- ఈ నెల 24 తేదీ వరకు రిమాండ్
- వైద్య పరీక్షలు నిర్వహించి, నెల్లూరు జైలుకు తరలింపు



రామకృష్ణారెడ్డి వెంకటరామిరెడ్డి

మాచర్ల మేజర్ న్యూస్:- పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల పట్టణంలో, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకటరామిరెడ్డి గురువారం రోజు న మాచర్ల కోర్టులో లొంగిపోయారు. వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామంలో, సోదరులైన

2 లో..





## పల్నాడు జిల్లాలో నియంత పాలన కొనసాగుతుంది

- హౌస్ అరెస్ట్‌ల పేరుతో ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా పోలీసు వలయంలో అక్రమ నిర్బంధంలో వైసిపి నాయకులు!
- మమ్మల్ని ఇబ్బంది పెట్టిన ఏ అధికారిని ఏ పోలీసు అధికారిని వదిలిపెట్టం
- మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

2 లో..

## నగరంలో స్ట్రీట్ లైటింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో స్ట్రీట్ లైటింగ్ ఏర్పాటు పనులు వారంలోగా పూర్తి చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కౌన్సిల్ సమావేశ మందిరంలో ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, సచివాలయాల కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యల పై తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని ప్రాంతాలలో స్ట్రీట్ లైట్లు వెలగాలని, ఏర్పాటు చేసిన అన్ని పోల్స్ కు లైట్లు ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన సామగ్రిని వెంటనే తీసుకొని యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గాల వారీగా స్ట్రీట్ లైట్లు అవసరమైన ప్రాంతాలను గుర్తించి, వీధి దీపాల ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాల్ సెంటర్, పి.జీ.ఆర్.యస్ లకు వీధి దీపాల పై అందే పిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. నగరంలో పలు డివిజన్లలో అవసరమైన ప్రాంతాలలో అభివృద్ధి

2 లో

## బాల్య వివాహాల రహిత జిల్లాగా ఆవిష్కృతం కావాలి

- జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా





**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా బాల్య వివాహాల రహిత జిల్లాగా ఆవిష్కృతం కావాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ఇందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలు అందరూ భాగస్వామ్యం కావాలని అన్నారు. బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలను తల్లిదండ్రులు గ్రహించాలని చెప్పారు. బాల్య వివాహాలు లేని సమాజం పురోగతి సాధిస్తుందని పేర్కొన్నారు. బాల్య వివాహ ముక్త్ భారత్ (బి.వి.ఎం.బి) కార్యక్రమంపై వందరోజుల ప్రచార కార్యక్రమంపై కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ **బాల్య వివాహాలు జరుగుటకు సామాజిక, ఆర్థిక కారణాలు, స్పష్టమైన అంశాలను విశ్లేషించాలని**

> “తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. సమస్య పరిష్కారానికి వాస్తవ పరిస్థితులు క్షుణ్ణంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని - జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ఎక్కువగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.”

2 లో

## అపార్ట్మెంట్లలో క్లస్టర్ కంపోస్ట్ యూనిట్స్ ఏర్పాటు చేసుకోవాలి



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :.** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని ప్రతి వార్డ్ సచివాలయం పరిధిలో అపార్ట్మెంట్లు, గ్రూప్ హౌస్ ల్లో పర్యావరణహితంగా క్లస్టర్ కంపోస్ట్ యూనిట్స్ ఏర్పాటుకు ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులు భాధ్యత తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం ఇన్నర్ రింగ్ రోడ్, రెడ్డిపాలెం, మధురా నగర్, స్తంభాలగరువు ప్రాంతాల్లో పర్యటించి, పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇళ్లల్లో వచ్చే వ్యర్థాలతో ఎరువు తయారు చేసేలా ప్రతి సచివాలయం పరిధిలో ప్రజలకు హెూం, క్లస్టర్ కంపోస్ట్ పై ప్రజారోగ్య అధికారులు అవగాహన కల్గించాలని, అవసరమైతే ఐటిసి వారి సహకారం తీసుకోవాలన్నారు. ఈ నెలాఖరు నాటికి ప్రతి సచివాలయం పరిధిలో కనీసం **50** ఇళ్లల్లో హెూం కంపోస్ట్, **10** అపార్ట్మెంట్లలో క్లస్టర్ కంపోస్ట్ యూనిట్స్ ఏర్పాటుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు. హెూం, క్లస్టర్ కంపోస్ట్ ల ద్వారా వచ్చిన ఎరువుని వారు తమ పరిసరాల్లో మొక్కలకు వినియోగించుకొన్నాక మిగిలితే దానికి జీఎంసి కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించి, శివారు ప్రాంతాల్లో రోజువారీ

2 లో

## స్క్రబ్ టైఫస్ జ్వరం అవగాహన

**మంగళగిరి, మేజర్ న్యూస్:** నగరంలోని ఇందిరానగర్ యూపీ హెచ్సీలో గురువారం స్క్రబ్ టైఫస్ జ్వరంపై అవగాహన కార్యక్రమం జరిగింది. హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష రోగులు, ఏఎన్ఎంలు, ఆశాలకు అవగాహన కల్పించారు. స్క్రబ్ టైఫస్ అనేది ఒక బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ అని చిగ్గర్ మైట్ అనే నల్లిని పోలిన పురుగు కొట్టడం వలన వస్తుందన్నారు. పురుగు కుట్టినప్పుడు చుట్టూ ఎర్రగా ఉండి మధ్యలో నల్ల మచ్చ ఉంటుందన్నారు. చలి జ్వరం, దగ్గు, వాంతులు, కండరాల నొప్పులు లక్షణాలు ఉంటా యన్నారు. స్క్రబ్ టైఫస్

2 లో

# నగరంలో స్ట్రీట్ లైటింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి





మొదటి పేజీ తరువాయి

పనులు నిర్వహించుటకు అనుమతులు మంజూరు చేయుట జరిగిందని, సదరు అభివృద్ధి పనులు నిర్వహించుటకు కాంట్రాక్టు తీసుకున్న కాంట్రాక్టర్లు నిర్దేశిత సమయంలోపు, నాణ్యతాప్రమాలతో పనులు పూర్తి చేసేల ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే నగరంలో త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా, త్రాగు నీటి సరఫరా జరుగు సమయంలో అధికారులు క్లోరిన్ పరీక్షలు నిర్వహించి, ఫీల్డ్ విజిట్ లు చేయాలని, ఎక్కడైనా త్రాగు నీటి సరఫరాలో సమస్యలుంటే, వెంటనే సదరు సమస్యలను పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ఇంచార్జ్ యస్.ఈ సుందర్రామి రెడ్డి, ఈ.ఈలు వేణు, కోటేశ్వర రావు, మేనేజర్ బాలాజీ బాష, డి.ఈ.ఈ లు, ఏ.ఈ లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల రహిత జిల్లాగా ఆవిష్కృతం కావాలి

మొదటి పేజీ తరువాయి

**స్పష్టం చేశారు. బాల్య వివాహాలు నియంత్రణకు అవరోధాలుగా ఉన్న కారణాలు విశదీకరించాలని చెప్పారు.** చిన్నారులకు, వారి తల్లిదండ్రులకు విద్యావకాశాలు, ఉన్నత ఉద్యోగ అవకాశాలు వాటి ఫలితాలు వివరించాల్సిన అవసరం ఉందని వివరించారు. కిశోర బాలికలపై దృష్టి సారించాలని, మహిళ పోలీసుల సేవలను వినియోగించు కోవాలని చెప్పారు. పాఠశాల స్థాయి నుంచి చిన్నారులకు విద్యావకాశాలు, ఉన్నత ఉద్యోగ అవకాశాలుపై కౌన్సెలింగ్ ఇవ్వాలని తద్వారా స్ఫూర్తిని నింపాలని తెలిపారు. మహిళా సాధికారతపైన స్పష్టమైన అవగాహన కల్పించాలని అన్నారు. వంద రోజుల ప్రచార పర్వంలో షెడ్యూల్ ను పక్కాగా తయారు చేయాలని ఆదేశించారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన మాట్లాడుతూ బాల్య వివాహాలు నివారణకు ప్రభుత్వం జి.ఓ నంబరు 31, 39తో ఉత్తర్వులు విడుదల చేసిందన్నారు. ఇందులో వార్డు స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీలు ఉన్నాయన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేసారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, గుంటూరు నగర పాలక సంస్థ ఉప కమిషనర్ శ్రీనివాస రావు, తెనాలి మున్సిపల్ కమిషనర్ జె రామ అప్పల నాయుడు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు. చెన్నయ్య, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి పి.మురళీధర్, కార్మిక శాఖ ఉప కమిషనర్ ఎ. గాయత్రి దేవి, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అపార్ట్మెంట్లలో క్లస్టర్ కంపోస్ట్ యూనిట్స్ ఏర్పాటు చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి

చెత్త సేకరణపై ఫిర్యాదులు అందుతున్నాయని, పుష్ కాట్ లు లేదా ఈ-ఆటోల ద్వారా ఎప్పటికప్పుడు చెత్త సేకరణ చేయాలన్నారు. ఖాళీ స్థల యజమానులను గుర్తించి, శుభ్రం చేసుకోవాలని నోటీసులు జారీ చేయాలన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్ నుండి నూతన నిర్మాణం చేస్తున్నరెడ్డిపాలెం మెయిన్ రోడ్ పరిశీలించి, విద్యుత్ స్తంభాలు వెంటనే షిఫ్ట్ చేయాలని, రోడ్ పక్కన లో లెవల్ లేకుండా మెరక చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్ ద్వారా తమ సమస్యలపై ఫిర్యాదు చేసిన ప్రకాష్ నగర్ ప్రాంతాన్ని పరిశీలించి, రాకపోకలకు వీలుగా వెట్ మిక్స్ రోడ్ ని నిర్మాణం చేయలని డిఈఈని ఆదేశించారు. స్థంబాలగరువులో డ్రైన్లు శుభ్రంగా లేక పోవడంపై ప్రజారోగ్య అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసి, ప్రతి రోజు మధ్యాహ్నం డ్రైన్ల శుభ్రంపై కార్మికులకు విధులు కేటాయించాలని, ఎస్ఎస్ ల వారీగా కేటాయించిన గ్రాస్ కటింగ్ మెషిన్ల ద్వారా డ్రైన్, రోడ్ల వెంబడి గడ్డి, పిచ్చి మొక్కలను తొలగించాలని ఆదేశించారు. పర్యటనలో డిఈఈ రమేష్ బాబు, ఎస్ఎస్ ఐజాక్, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# స్క్రబ్ టైఫస్ జ్వరం అవగాహన

మొదటి పేజీ తరువాయి

జ్వరంపై అశ్రద్ధ చేస్తే ఊపిరితిత్తులు, మెదడు, గుండె, లివర్ దెబ్బతిని ప్రాణాంతకంగా మారుతున్నన్నారు. జ్వరానికి గురి చేసే కీటకాలు పచ్చిక ఎక్కువగా ఉన్న ప్రదేశాలు, అడవులు, కొండ ప్రాంతాలు, తడి నేల, పొదలు, తోటల దగ్గర, పశువులపాకలలో ఉంటాయన్నారు. పట్టణంలో కొండ ప్రాంతం ఉండటం వలన ఆ ప్రాంతంలో పనిచేసే ఏఎన్ఎంలు, ఆశాలు ఆ ప్రాంత ప్రజలను వ్యాధిపై అప్రమత్తం చేయాలన్నారు. వ్యాధి సోకకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. పచ్చిక ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో పిల్లలను తిరగనీయకుండా ఉండాలన్నారు. కాళ్లకు చెప్పులు, సాక్స్ లు, శరీరంపై పొడవాటి దుస్తులు ధరించాలన్నారు. వ్యాధి లక్షణాలు కనబడితే సమీపంలోని ఆరోగ్య కేంద్రాల్లో ప్రభుత్వ అందించే ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఏ శ్రీమన్నారాయణ, ఎయిమ్స్ వైద్యులు డాక్టర్ కార్తీక, సీహెచ్ఓ వెంకటరమణ, ఎంపీహెచ్ఎస్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లాలో నియంత పాలన కొనసాగుతుంది

మొదటి పేజీ తరువాయి

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా పిన్నెల్లి సోదరు లను పరామర్శించడానికి మాచర్లకు బయలుదేరిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తలను మరి యు నాయకులను పోలీసులు అడ్డుకొని హౌస్ అరెస్ట్ చేసిన నేపథ్యంలో గురువారం నరసరావుపేట స్థానిక లింగంగుంట్ల లోని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తలు ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధిపతి పోరులు భాగంగా జరిగిన జంట హత్యల అక్రమ కేసును ఎదుర్కొంటున్న పిన్నెల్లి సోదరులను పరామర్శించడానికి మాచర్లకు బయలుదేరిన మమ్మల్ని పోలీసులు అక్రమంగా అడ్డుకోవడం దారుణమని, రాష్ట్రమంతా చంద్ర బాబు నాయుడు, లోకేష్ల రెడ్బుక్ పాలన కొనసా గుతుందని, ఈ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని, మనం పాకిస్థాన్లో ఉన్నామో , భారతదేశంలో ఉన్నామో, ఎక్కడ ఉన్నామో అర్థం కావడం లేదని, పల్నాడు జిల్లాలో అప్రకటిత ఎమర్జెన్సీ పరిస్థితులు నడుస్తున్నా యని, తెలుగు దేశం పార్టీ పెట్టిన అక్రమ కేసు లను ఎదుర్కొంటూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కోర్టులో నేడు లొంగిపో నున్న పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి సోదరులను పరామ ర్శించడం తప్పా?అని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిం చారు. ముఖ్యంగా పల్నాడు జిల్లా వ్యాప్తంగా పోలీసు వలయం ఏర్పాటు చేసి పిన్నెల్లి సోదరులను పరామ ర్శించడానికి వెళ్లకుండా అడుగున చెక్ పోస్టు పెట్టారు. అంతేకాకుండా మాచర్ల కు వెళ్లే రోడ్లన్నీ బ్లాక్ చేశారు అని,అంతేకాకుండా పోలీసులు పల్నాడు జిల్లాలో వైఎస్ఆర్సిపి తలపెట్టిన ప్రతి కార్యక్రమాన్ని అడ్డుకుంటున్నారని, రాష్ట్రంలో అనంతపురం ,కడప జిల్లా సహా అన్ని జిల్లాల్లో నిన్న జరిగిన కోటి సంతకాల సేకరణ ఉద్యమ ర్యాలీకి అనుమతులు మంజూరు చేయడం జరిగిందని కానీ ఒక్క పల్నాడు జిల్లాలోని పోలీసులు అనుమతి మంజూరు చేయ కుండా ఇబ్బంది పెడుతున్నారు. ఏ కార్యక్రమానికి అనుమతులు మంజూరు చేయకుండా నాయకులను నిర్బంధిస్తున్నారని, ఈరోజు మాచర్ల వెళ్లేందుకు వీలు లేకుండా మాకు, మా వైసీపీకి చెందిన ప్రతి నాయకు డికి రాత్రి నుంచి నోటీసులు ఇస్తున్నారని ఇది చాలా దారుణమైన విషయం. రాబోయే ఎన్నికల్లో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా గెలిచి తీరుతుందని, భవిష్యత్తులో మమ్మల్ని ఇబ్బంది పెట్టిన ఎవరిని వదిలిపెట్టమని, మమ్మల్ని ఇబ్బందులకు గురి చేసిన ప్రతి అధికారిని మరియు ప్రతి పోలీసు అధికారిని లెక్కకు లెక్క తీర్చుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమా నులు పాల్గొన్నారు.

# మాచర్ల కోర్టులో లొంగిపోయిన పిన్నెల్లి బ్రదర్స్

మొదటి పేజీ తరువాయి

జవ్విశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు లు, మే 24న హత్యకు గురయ్యారు. గ్రామంలో ఆధిపత్యపోరును అనుకూలంగా మలుచుకొని, హత్యలకు పరోక్షంగా సహకరించారని, పోలీసులు పిన్నెల్లి సోదరులను ఏ6, ఏ7 గా చేర్చి, కేసు నమోదు చేశారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ క్రింది కోర్టు, హైకోర్టు రద్దు చేయగా, సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. అక్కడ కూడా బెయిల్ పిటీషన్ రద్దవడంతో, ఇద్దరు కోర్టులో లొంగిపోయారు. మాచర్ల కోర్టు వీరికి వైద్య పరీక్షలు నిర్వహించి 14 రోజుల రిమాండ్ విధించి నెల్లూరు జైలుకు తరలించడం జరిగింది.

# జాతీయస్థాయి స్కేటింగ్ పోటీల్లో చిన్నారి ప్రతిభ



**మంగళగిరి, మేజర్ న్యూస్:** విశాఖపట్నం ఉడా పార్క్ లో రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 5 నుండి 15 వరకు జరుగుతున్న జాతీయస్థాయి స్కేటింగ్ పోటీల్లో చినకాకానికి చెందిన సుంకర ధరణీశ్వర్ ద్వితీయ స్థానం కైవసం చేసుకుని సిల్వర్ మెడల్ సాధించాడు. ఆంధ్రప్రదేశ్ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ తరపున ఆంధ్రప్రదేశ్ నుంచి ధరణీశ్వర్ పోటీల్లో పాల్గొన్నారు. ఈనెల 7, 8 తేదీల్లో 10 నుండి 12 సంవత్సరాల లోపు జరిగిన ఇన్లైన్ స్కేటింగ్ ఫ్రీస్టైల్ విభాగంలో స్కేటింగ్ స్పీడ్ స్లాలోమ్, క్లాసిక్ స్పీడ్ స్లాలోమ్ లలో ధరణీశ్వర్ పోటీపడి స్కేటింగ్ స్పీడ్ స్లాలోమ్ లో సిల్వర్ మెడల్ సాధించాడు. పోటీలకు జడ్జిగా వ్యవహరించిన మహారాష్ట్రకు చెందిన అశుతోష్, కోచ్ మనోహర్ చేతుల మీదగా ధరణీశ్వర్ మెడల్ అందుకున్నాడు. ధరణీశ్వర్ పోటీల్లో పాల్గొనటం ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటివరకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో నిర్వహించిన స్కేటింగ్ పోటీల్లో వివిధ విభాగాలలో 11 మెడల్స్ సాధించారు. మెడల్ అందుకున్న ధరణీశ్వర్ ను అకాడమీ కార్యదర్శి శీలం లక్ష్మణ్, కోచ్ సింహాచలం, హైకోర్టు అడ్వకేట్ సుంకర చరణ్, రాళ్ళబెల్లా ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం, జనసేన నాయకులు సుంకర సాంబశివరావు తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా ధరణీశ్వర్ మెడల్స్ సాధించడానికి ఉత్తమ శిక్షణ ఇచ్చిన కోచ్ లకు, అకాడమీ ప్రతినిధులకు, క్రీడాకారుడు ధరణీశ్వర్ తల్లిదండ్రులు సుంకర ఉమామహేశ్వరరావు, అనితా దేవి ధన్యవాదాలు తెలిపారు.

# నేడే పొన్నూరులో జాబ్ మేళా

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఆదేశముల మేరకు ఆంధ్రప్రదేశ్ లో ఉన్నటువంటి నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి కృషి చేస్తున్నది. దీనిలో భాగముగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ మేళాలు నిర్వహించి ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుంది. గుంటూరు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కొండా సంజీవరావు మాట్లాడుతూ పొన్నూరు నియోజకవర్గ శాసనసభ సభ్యులు, ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, శుక్రవారం పొన్నూరు నియోజకవర్గం లోని వెలగా నాగేశ్వర రావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల, జి.బి.సి రోడ్డు, పొన్నూరు, నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కనుక పరిసర ప్రాంత యువతి యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనవలసిందిగా తెలియజేశారు. ఈ జాబ్ మేళా కు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బి.టెక్, డిప్లొమా, ఫార్మసి, పి.జి విభాగముల వరకు చదువుకున్నటు వంటి 18-35 సం.ఎల వయసు గల నిరుద్యోగ యువతి యువకులు వారి బయోడేటా లేదా రెస్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు, పాస్ పోర్ట్ ఫోటో తో నేరుగా ఇంటర్వ్యూ కు హాజరు కాగలరు.

జాబ్ మేళా జరిగే ప్రదేశం...

**సమయం:** ఉదయం 10:00 నుండి సాయంత్రం 04:00 వరకు ఇంటర్వ్యూలు జరుగును.

**స్థలం :** వెలగా నాగేశ్వర రావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, జి.బి.సి దగ్గర రోడ్, పొన్నూరు

**సంప్రదించవలసిన నంబర్లు :-** కె. రాజేష్ (990565667) మరియు కె. రాంచందు(9666454975) ఔత్సాహిక యువతి యువకులు ముందుగా https://naipunyam.ap.gov.in అనే వెబ్ సైట్ నందు రిజిస్టర్ చేసుకోగలరు. మరిన్ని వివరములకు టోల్ ఫ్రీ నంబర్: 9988853335, 8712655686, 8790118349, 8790117279, పైన తెలిపిన నంబర్లను సంప్రదించగలరు.

# అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా రాణించాలి





గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు టి జె పి యస్ కళాశాల లో గురువారం "మెగా స్పోర్ట్స్ మీట్ -2025" అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వరశాస్త్రి తెలియచేశారు. ఈ కార్యక్రమానికి ఆర్ ఐ ఓ, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, జి సునీత విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్రీడలలో గెలుపోటములు సహజమని, ప్రయత్నం చాలా ముఖ్యమని చెప్పారు. విద్యార్థులలో ఉన్నటువంటి క్రీడానైపుణ్యాలు వెలికి తీయడానికి ఈ పోటీలు దోహద పడుతాయని అన్నారు. మంచి ప్రావీణ్యాన్ని ఉపయోగించి అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని చెప్పారు. కళాశాల సెక్రటరీ కె వి బ్రాహ్మం మాట్లాడుతూ విద్యాసంస్థలు విద్యతో పాటు క్రీడలకు కూడా పెద్ద పీటవేయాలని, తద్వారా విద్యార్థులలో శారీరక ఆరోగ్యం తో పాటు మానసికంగా దృఢంగా ఉండి అన్ని రంగాలలో రానిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమం లో పి రామకృష్ణ , (పూర్వ అడ్మినిస్ట్రేట్ ఆఫీసర్, స్పోర్ట్స్ అదారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్,), కళాశాల ట్రెజరర్ వి కృష్ణానంద్, పి జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ అనిత దేవి, వ్యాయామ అధ్యాపకులు టి వాసుదేవరరావు, కోచ్ ఆర్ శివాజీ, వివిధ కళాశాల ల నుండి విచ్చేసిన ప్రతినిదులు,అదే విదంగా మొత్తం 70 విద్యాసంస్థల నుండి జూనియర్స్, సీనియర్స్ బాలురు, బాలికలు ఖో ఖో, కబడ్డీ,వాలీ బాల్, టేబుల్ టెన్నిస్, షటిల్, వెయిట్ లిఫ్టింగ్, చెస్, క్యారమ్స్, షాట్ పుట్, 100 మీటర్లు పరుగు పందెం, లాంగ్ జంప్ క్రీడలకు సంబంధించి 1000మంది క్రీడా కారులు పాల్గొన్నారు.ఖో ఖోసీనియర్స్ బాలికలలో%డ% బాలుర లో కె యల్ పి పబ్లిక్ జూనియర్ కళాశాల మరియు టి జె పి ఎస్ కళాశాల,ఫైనల్ కి చేరాయి.ఖో ఖో జూనియర్స్ బాలిక లో కె యల్ పి స్కూల్, ఎస్ ఎస్ యం వో జి స్కూల్ మొదటి సెమీ ఫైనల్ కి అదే విదంగా రెండవ సెమీ ఫైనల్ సెంట్రల్ స్కూల్ జిల్లా పరిషత్ హైస్కూల్ వింజనం పాడు వారు ప్రవేశించారు. వాలీ బాల్ సీనియర్స్ బాలికల లో ప్రభుత్వ జూనియర్ మహిళా కళాశాల వారు మొదటి స్థానం, కె యల్ పి జూనియర్ కళాశాల వారు ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. జూనియర్ బాలికల లో మొదటి స్థానం జిల్లా ప్రభుత్వ పాఠశాల (వేజండ్ల) మొదటి స్థానం, కె యల్ పి స్కూల్ ద్వితీయ స్థానం, జూనియర్ బాలురు మొదటి స్థానం జిల్లా పరిషత్ పాఠశాల (వేజండ్ల), షాలేం హైస్కూల్ ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నాయి. కబడ్డీ లో సీనియర్ బాలికల లో బి హెచ్ కళాశాల, కె యల్ పి జూనియర్ కళాశాల వారు ఫైనల్ కి చేరుకున్నారు. జూనియర్ బాలికల లో కె యల్ పి పాఠశాల %డ% పి యం సి పాఠశాల వారు ఫైనల్ కి చేరుకున్నారు.

## నరసరావుపేటలో ఈ నెల 25 నుంచి 31 వరకు

# ఎద్దుల పందాల పోటీలు

**- భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**



నరసరావుపేట మేజర్ న్యూస్ :నరసరావుపేటలోని సత్తెనపల్లి రోడ్డులో గల డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియంలో ఈ నెల 25 నుంచి 31వ తేదీ వరకు ఘనంగా సంప్రదాయ ఎద్దుల పందాల పోటీలు నిర్వహించనున్నారు. ఈ ఎద్దుల పందాల పోటీల సన్నాహక ఏర్పాట్లకు గురువారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా పూజలు, హారతులతో కార్యక్రమం ప్రారంభమైంది. ప్రతి సంవత్సరం సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించే ఈ ఎద్దుల పందాల పోటీలు ప్రాంత ప్రజలకు పెద్ద ఆకర్షణగా నిలుస్తాయి. ఈ ఏడాది కూడా రాష్ట్రవ్యాప్తంగా ఎద్దుల యజమానులు, పందెం ఆడించే వారు భారీ సంఖ్యలో పాల్గొనను న్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు, ఎద్దుల పందాల నిర్వాహకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పంచాయతీ మేస్త్రి సుందర్రావు మృతి



కొల్లిపర, మేజర్ న్యూస్ : కొల్లిపర పంచాయతీ మేస్త్రి గోదా సుందర్రావు ఆకస్మిక మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి సర్పంచ్ పిల్లి రాధిక సంతాపం తెలిపారు. మట్టి ఖర్చులు కింద సర్పంచి ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి రూ.15 వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు. సుందర్ రావుకు భార్య కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. శుక్రవారం అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

## యూత్ ఫెస్టివల్ -2025లో నిర్మలా ఫార్మసీ విద్యార్థుల ప్రతిభ




మంగళగిరి, మేజర్ న్యూస్: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో ఈనెల 8, 9, 10 తేదీల్లో నిర్వహించిన ఇంటర్ కాలేజియేట్ యూత్ ఫెస్టివల్ - 2025 లో మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి ఆత్మకూరు నిర్మలా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పలు విభాగాలలో బహుమతులు సాధించారు. వివిధ కాలేజీల నుండి వచ్చిన విద్యార్థులతో పోటీ పడి, పోటీల్లో తమ ప్రతిభను చాటారు. కోలాజ్ ఈవెంట్‌లో కె. జేష్మా రెండవ బహుమతి, రంగోలి పోటీల్లో కె. అక్షయా దుర్గా రెండవ బహుమతి, స్పాట్ పెయింటింగ్ పోటీల్లో షేక్ తమన్నా మూడవ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విజయాలు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం, అధ్యాపక వర్గం హృదయపూర్వకంగా అభినందించారు. విద్యార్థులలోని సృజనాత్మక ప్రతిభను వెలికితీసేందుకు కళాశాల అందిస్తున్న ప్రోత్సాహం, అధ్యాపకుల నిబద్ధతే ఈ విజయాలకు కారణమని పేర్కొన్నారు. నిర్మల ఫార్మసీ కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ రెవ. సిస్టర్ జి. నిర్మల జ్యోతి, ప్రిన్సిపాల్ డా. బి. పాముల రెడ్డి, కల్చరల్ కోఆర్డినేటర్ డా. పి. లక్ష్మయ్య, ఫ్యాకల్టీ మెంబర్ బి. అలేఖ్య విద్యార్థులను అభినందించి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## గుండ్లపాడులో ఘనంగా ఇరుముడి కార్యక్రమం

వెల్దుర్తి మేజర్ న్యూస్ : గుండ్లపాడు గ్రామంలో గురువారం అయ్యప్ప స్వామి మాల ధరించిన భక్తుల ఇరుముడి కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. గ్రామ పురవీధులలో స్వాములు భజనలు చేసుకుంటూ, ఊరేగింపుగా ముందుకు సాగి, స్వామి వారి పవిత్ర ఇరుముడిని తలపై ధరించి శబరిమల యాత్రకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో స్థానిక టిడిపి యువనేత తోట వీరాంజనేయులు పాల్గొని స్వాములకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## అభివృద్ధి సంక్షేమమే, కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్**



పెదకూరపాడు మేజర్ న్యూస్ : అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ అన్నారు. పెదకూరపాడు మండలం ముస్సాపురంలో ప్రజల వద్దకు ప్రవీణ్ వంద రోజులు వంద గ్రామాలు కార్యక్ర మంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని అన్నారు. సమస్యలకు సంబంధించి గ్రామ ప్రజలు ఎమ్మెల్యే ప్రవీణ్ కు వినతి పత్రాలను అందించారు.ప్రజల సమస్యలను నేరుగా విని తక్షణమే పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారమయ్యేలా అధికారులు పని చేయాలన్నారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా 100 రోజులు 100 గ్రామాల పర్యటన కొనసాగుతుందని ఎమ్మెల్యే ప్రవీణ్ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, తాళ్లూరు వ్యవసాయ సహకార సంఘం చైర్ పర్సన్ ఏటుకూరి రత్నకుమార్,తహసీల్దారు నీలి ధనలక్ష్మి, ఎంపీడీవో సాయి లీల తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే వారినల్లా అరెస్టు చేస్తే జైళ్ళు చాలవన్న ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి

**- అపహాస్యం పాలవుతున్న ప్రజాస్వామ్యం**
**- మాజీ మంత్రి మేరుగు నాగార్జున**



గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చీకటి పాలన నడుస్తుందని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి ఆరోపించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఏ కార్యక్రమం చేపట్టినా పోలీసులతో అక్రమ అరెస్టులకు పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా ప్రశ్నించే వారందరినీ అరెస్టు చేసుకుంటూ పోతే జైళ్ళు చాలవన్న వాస్తవాన్ని గుర్తెరిగి మసలుకోవాలని హితవు పలికారు. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆయన సోదరుడు గురువారం మాచర్ల కోర్టులో లొంగిపోనున్న నేపథ్యంలో గుంటూరు పోలీసులు ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డికి నోటీసు జారీ చేశారు. మాచర్లలో 144సెక్షన్, పోలీస్ 30 యాక్ట్ అమలులో ఉన్న కారణంగా మాచర్ల వెళ్లరాదంటూ విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉంటే చంద్రమౌళినగర్‌లోని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ఇంటికి పోలీసులు చేరుకున్నారన్న వార్త తెలుసుకున్న పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మాజీ మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ, కూటమి పాలనలోని రాష్ట్ర చరిత్రలో గల చీకటి రోజుల్లో ఇదొకటని విమర్శించారు. చంద్రబాబు పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడుపై అక్రమ కేసులు నమోదు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కోర్టు ఆదేశాలతో లొంగిపోతున్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని తాము పరామర్శిస్తే తప్పేంటని ఆయన నిలదీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ఇంటి వద్దకు చేరుకున్న వారిలో పార్టీ సీఈసీ సభ్యులు మందపాటి శేషగిరిరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి, లీగల్ సెల్ రాష్ట్ర నేత పోలూరి వెంకటరెడ్డి, బార్ కౌన్సిల్ మెంబర్ బ్రహ్మారెడ్డి, గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్లు అచ్చాల వెంకటరెడ్డి, షేక్ రోషన్, పడాల సుబ్బారెడ్డి, దూపాటి వంశీ, పాపతోటి అంబేద్కర్, బోడపాటి కిషోర్, మార్కెట్ బాబు, వలి వీరారెడ్డి, పలువురు పార్టీ నేతలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## ఈనెల 13న జాతీయ లోక్ అదాలత్

పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : జిల్లా వ్యాప్తంగా ఈనెల 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు మండల న్యాయ సేవాధికార సంస్థ, పిడుగురాళ్ల వారి ఆధ్వర్యంలో స్థానిక సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్ ) కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లుగా మండల న్యాయ సేవాధికార సంస్థ పర్సన్ కం సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ టి ప్రవలిక కోర్టు ఆవరణలో నిర్వహించిన సమావేశంలో తెలిపారు. న్యాయవ్యవస్థ అందరికి చేరేలా, వేగవంతమైన న్యాయం అందేలా, దేశవ్యాప్తంగా లోక్ అదాలత్ లు నిర్వహిస్తున్నామన్నారు. ఈ లోక్ అదాలత్ రోజున రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, కుటుంబ వివాదాలు, చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాద పరిహార దావాలు, బ్యాంకు కేసులు, విద్యుత్, ఇతర ప్రీ లిటిగేషన్ కేసులు తదితర వివాదాలను తక్కువ సమయంలో తక్కువ వ్యయంతో పరిష్కరించుకోవచ్చునని సూచించారు. కేసులు ఉన్న ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, పరస్పర రాజీ పడదగ్గ తమ సమస్యలను ముగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్మన్ ఆదేశానుసారం పల్నాడు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. జిల్లాలోనే అన్ని కోర్టుల్లో ఒకేసారి లోక్ అదాలత్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.

# 246 మంది అంగన్వాడి కార్యకర్తలకు 5జి ఫోన్‌ల అందజేత





**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఐ సి డి ఎస్ నరసరావుపేట పరిధి నందు గల 236 అంగన్వాడి సెంటర్లకు మరియు 9 సెక్టార్స్ , ఒక బి బి సి బ్లాక్ కో ఆర్డినేటర్ కలసి 246 మందికి సాంసంగ్ 5జి ఫోన్ లను నరసరావు పేట ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్ బాబు చేతుల మీదుగా రొంపిచర్ల, నర్సరావుపేట మున్సిపా లిటీ పరిధి గల అంగన్వాడి కార్యకర్తలకు గురువారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ అరవింద బాబు మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు పనిని సులభతరం చేయుటకు వీలుగా ఈ 5జి మొబైల్ ఫోన్ ఒక్కొక్కటి 12,500 రూ/ఖర్చుతో గవర్నమెంట్ అందించడం జరుగుతుందని తెలియజేశారు. గర్భవతులు బాలింతలు మరియు 0 నుండి 6 సంవత్సరంల పిల్లల బాలికలకు సర్వీస్ అందించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఎన్. కాంతా కుమారి, ఏ సి డి పి ఓ బి.మాణిక్య రావు, సూపర్వైజర్స్ , అంగన్వాడి కార్యకర్తలు, గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# హిందూ మహాసమ్మేళనాన్ని విజయవంతం చేయండి




**పెదకాకాని మేజర్ న్యూస్ :** ప్రముఖ ఆధ్యాత్మిక హిందూ ధర్మ రక్షణ సంస్థ అయినటువంటి శివశక్తి దశవర్ష విజయ శంఖారావం హిందూ మహాసమ్మేళన కార్యక్రమాన్ని డిసెంబర్ 14వ తేదీ ఆదివారం విజయవాడ కేతనకొండ నేతాజీ స్కూల్ గ్రౌండ్స్ లో జరుకు జరుపుకోబోతున్నది ఈ కార్యక్రమానికి 10,000 మంది హిందూ ధర్మ యోధులు మరియు పీఠాధిపతులు స్వామీజీలు హిందూ ధార్మిక ప్రవచనకర్తలు ప్రముఖవక్తలు హాజరుకానున్నారు ప్రతి ఒక్క హిందువులందరికీ కూడా ఈ కార్యక్రమానికి ఆహ్వానం పలుకుతూ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా పెదకాకాని చెందిన శివయోగి శంభునాథ్ పిలుపునిచ్చారు.



# సినిమాటోగ్రఫీ మినిస్టర్ తో ఏపి షార్ట్ ఫిలిం ఫెస్టివల్ బ్రోచర్ ఆవిష్కరణ




**తెనాలి, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ బ్రోచర్ ను రాష్ట్ర సినిమాటోగ్రఫీ, టూరిజం శాఖామాత్యులు కందుల దుర్గేష్ గురువారం సెక్రటేరియట్‌లో ఆవిష్కరించినట్లుగా పోటీల కన్వీనర్, సినీదర్శకుడు దిలీప్ రాజా తెలియచేశారు. ఈమేరకు స్థానిక మా-ఎపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రవేశ రుసుం లేకుండా జరుగుతున్న పోటీల్లోని విజేతలకు జనవరి 4 న ప్రథమ బహుమతికి రూ 50 వేలు, ద్వితీయ రూ. 30 వేలు, తృతీయ రూ 20 వేల నగదు బహుమతి, ప్రశంసాపత్రాలు పర్మినెంట్ షీల్డ్‌తో ఇస్తున్నట్లుగా చెప్పారు. తెనాలికి చెందిన సూపర్ స్టార్ కృష్ణ,మహానటి సావిత్రి,కొంగర జగ్గయ్య ల పేరిట విజేతలకు స్మారక అవార్డులు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉత్తమ నటుడు, ఉత్తమనటి, రచయిత, దర్శకుడు, కెమెరామెన్, మేకప్ మెన్ తదితర వ్యక్తిగత బహుమతులను తెనాలికి చెందిన ప్రముఖ రంగస్థల నటులు ఏవీ సుబ్బారావు, వల్లూరి వెంకట్రామయ్య చౌదరి, కన్నెగంటి నాసరయ్య, సభారంజని, కాంచనమాల, మక్కపాటి కృష్ణ మోహన్ స్మారక బహుమతులు అందిస్తున్నట్లు సహాయ దర్శకుడు గాజులపల్లి రాముడు వివరించారు.

# శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం హుండీ లెక్కింపు

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట లోని ఇస్సపాలెం లో వేంచేసిన శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం నందు గడిచి న మూడు మాసములకు హుండీ లెక్కింపు కార్యక్రమం గురువారం నిర్వహించారు. అందు లో భాగంగా సాధారణ హుండీల ద్వారా వచ్చిన ఆదాయం 657,446.00 అలాగే అన్నదానం హుండీ ద్వారా వచ్చిన ఆదాయం 75,825.00 వెరసీ మొత్తం. 733,271.00 వచ్చిందని ఆల య ఈవో నల్ల పోతు మాధవి దేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా బృందం, పర్యవేక్షకు రాలుగా కె.మంజుష ఇన్స్పెక్టర్ నరసరావుపేట డివిజన్, ఆలయ ఈఓ. నలబోతు. మాధవి దేవి, పాలకమండలి సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జిల్లాలో మాతృమరణాలను నిరోధించాలి

**- వైద్య అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా**



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలోనీ మాతృ మరణాలను నిరోధించాలని వైద్య అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశించారు. నరసరావుపేట స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గురువారం జిల్లా స్థాయి మాతృ మరణాల పర్యవేక్షణ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ హై రిస్క్ ప్రెగ్నెన్సీలపై క్షేత్ర స్థాయిలో సిబ్బంది ముందుగానే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. రక్తంలో హీమో గ్లోబిన్ స్థాయిలు, గర్భిణీల ఆరోగ్య,ఆదాయ స్థితిగతులను బట్టి హై రిస్క్ ప్రెగ్నెన్సీలను గుర్తించాలన్నారు. జిల్లాలో చోటు చేసుకున్న ఐదు మాతృ మరణాలపై సంబంధిత అధికా రుల నుంచి వివరణ కోరారు. బాధితుల కుటుం బీకుల నుంచి అభిప్రాయాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో రవి, ఇండియన్ మెడికల్ అసోసియేషనన్ ప్రతినిధి గౌతమి, డీసీహెచ్‌ఎస్ ప్రసూన, డీఐవో రాంబాబు, డిఎల్‌ఓ మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

# విచిత్ర వేషధారణ పోటీలు



**మంగళగిరి,మేజర్ న్యూస్:** నగరంలోని రవీంద్రభారతి పబ్లిక్ స్కూల్‌లో చిన్నారుల విచిత్ర వేషధారణ పోటీలు గురువారం ఉత్సాహభరితంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజులపాటు నిర్వహించనున్న ఈ పోటీల్లో ఎల్ కే జీ నుంచి రెండవ తరగతి చదువుతున్న చిన్నారులు ఆకట్టుకునే వేషాలను ధరించి ఆకట్టుకున్నారు. సామాజిక, రాజకీయ, ఆధ్యాత్మిక అంశాలతో పాటు జాతీయ నాయకులు, పౌరాణిక పాత్రలు, రైతు, సైనికుడు, శాస్త్రవేత్త, పర్యావరణ పరిరక్షణ వంటి విభిన్న అంశాలపై చిన్నారులు చేసిన వేషధారణలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. వేషధారణల ద్వారా చిన్నారులు వ్యక్తీకరించిన సందేశాలు ప్రశంసనీయమని, ఇవి కేవలం వినోదానికే కాకుండా విలువల నిర్మాణానికి దోహదం చేస్తాయని చైర్మన్ వంశీ కృష్ణ పేర్కొన్నారు. చిన్ననాటి నుంచే వ్యక్తిత్వ వికాసం, ధైర్యసాహసాలను పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని పాఠశాల ప్రిన్సిపాల్ డానియేల్ అన్నారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీయడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల అకడమిక్ హెడ్ రమాదేవి, జోవల్ సరత పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఏవో శిరీష పర్యవేక్షించగా, హయ్యర్ మరియు ప్రైమరీ ఇన్‌చార్జ్‌లు తేజరాణి, రమాదేవి తో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఈశ్వర్ పాలి ఫ్యూషన్ ఫెస్ట్ వేడుకలు




నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ : నరసరావుపేట స్థానిక కేసానుపల్లి లోని ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో పల్నాడు జిల్లాలోనే మొట్ట మొదటిసారిగా డిప్లొమా విద్యార్థులకు ఈశ్వర్ పాలి ఫ్యూషన్ ఫెస్ట్ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. నాగమల్లేశ్వర రావు తెలియచేశారు. ఈ ఫెస్ట్ వేడుకలకు ముఖ్య అతిదులుగాజె.ఎన్.టి. యు.కె నరసరావుపేట నుండి మాథమాటిక్స్ హెచ్.ఓ.డి అయిన డా. కె. కిషోర్ బాబు మరియు అసెండియాన్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ ఇంజినీర్ అయిన షేక్. జానీ బాషా పాల్గొని డిప్లొమా విద్యార్థులకు ఫెస్ట్ నిర్వ హించడం అభినందనీయమని కొనియాడారు. ఈ ఫెస్ట్ లో భాగంగా ఏర్పాటు చేసిన అన్ని కార్యక్రమా లు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమా లు, పోస్టర్ ప్రెజెంటేషన్లు మరియు చెస్ వంటివి విద్యార్థుల యొక్క మేధస్సును పెంచేందుకు దోహదపడతా యని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ కళాశాల ప్రిన్సిపల్ డా. జి నాగమ ల్లేశ్వర రావు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలోనే మొట్ట మొదటిసారిగా డిప్లొమా విద్యార్థులకు ఫెస్ట్ ఏర్పాటు చేయడం తమ కళాశాల కే గర్వ కారణమని పేర్కొన్నారు. డిప్లొమా విద్యార్థుల లోని ప్రతిభను వెలికి తీసి, ఆహ్లాదకర వాతావ రణం లో విద్యార్థులు చదువుకునేలా ప్రోత్సహిం చడానికే ఈ ఫెస్ట్ ని ఏర్పాటు చేసామని కళాశా ల సెక్రటరీ %ఴ% కరస్పాండెంట్ షేక్. కరీం మోహిద్దీ న్ , కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డా. షేక్ మస్తాన్ షరీఫ్ తెలియజే శారు. ఈ ఫెస్ట్ లో పాల్గొని వివిధ పోటీలలో ప్రతిభ కనపరిచిన టీం లు, విద్యార్థులకు ప్రథమ మరియు ద్వితీయ స్థానా లలో నిలిచిన వారికి బహుమతులు అందజేశా రు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ షేక్. మీరావలి, కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్. నజీమా, డిప్లొమా కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. ప్రవీణ్, వివిధ కళాశాలల నుండి వచ్చిన డిప్లొమా విధ్యార్థులు, వ్యాయమ ఉపాధ్యా యులు పాల్గొన్నారు.



## నోడల్ అధికారులు సమగ్ర సర్వేను వేగంగా పూర్తి చేయాలి

### - నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వార్డ్ సచివాలయాల వారీగా జరుగుతున్న సమగ్ర సర్వేకి నగర ప్రజలు తగిన సమాచారం అందించి సహకరించాలని, నోడల్ అధికారులు క్షేత్ర స్థాయిలో సర్వే వేగావంతానికి పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం స్థానిక శ్యామల నగర్ లో వార్డ్ సచివాలయ కార్యదర్శులు చేస్తున్న సర్వేలో పాల్గొని, ఆన్ లైన్ విధానాన్నిపరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగర పరిధిలో చేపట్టిన బయో మెట్రిక్ ఆధరైజేషన్ సర్వే ఖచ్చితమైన వివరాలతో అప్ లోడ్ చేయాలన్నారు. ప్రతి కార్యదర్శి తమకు కేటాయించిన క్లస్టర్ లో ప్రజలకు సర్వే అంశంపై వివరించి, నిర్దేశిత ఫార్మేట్ లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. కార్యదర్శులు ఐడి కార్డ్ లను తప్పనిసరిగా ధరించాలని, బృందంగా సర్వేలో పాల్గొనాలన్నారు. సర్వే పర్యవేక్షణకు విభాగాధిపతులు, డిప్యూటీ కమిషనర్లను, సీనియర్ అధికారులను కేటాయించామని, తాము కూడా క్షేత్ర స్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేస్తామన్నారు. వివరాలు ఆన్ లైన్ చేయడంలో సాంకేతిక సమస్యలు ఎదురైతే పిఎంయు టీంతో సంప్రదించాలని తెలిపారు. నగర ప్రజలు తమ ఇంటి వద్ద నుండే పురపాలక సేవలు పొందేలా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పురమిత్ర, మన మిత్ర యాప్ లను కూడ డౌన్లోడ్ చేసుకునేలా అవగాహన కల్గించాలన్నారు.ఈ పర్యటనలో నోడల్ అధికారి కళ్యాణరావు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## లడ్డు పల్లెం నూతన వ్యాపారనీ ప్రారంభించిన చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేటలోని కలెక్టర్ కార్యాలయం రోడ్డులో "లడ్డు పల్లెం" అనే కొత్త వ్యాపార సముదాయం నూతన శాఖను బుధవారం ఘనంగా ప్రారంభించా రు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని రిబ్బన్ కత్తిరించి శుభారంభం చేశారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు తో పాటు ఉమ్మడి కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొట్టిపాడు - ఏబీ పాలెం రహదారికి రూ.2.17 కోట్లు మంజూరు



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రత్తిపాడు మండలంలో గొట్టిపాడు - ఏబీ పాలెం రహదారికి ప్రభుత్వం రూ.2.17 కోట్లు మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ నుండి 970 నంబరుతో ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేసిందన్నారు. పంచాయత్ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖఏపీ గ్రామీణ రోడ్ల బలోపేత ప్రాజెక్టు (ఏపీ ఆర్ ఆర్ ఎస్పీ) - ఆర్ ఆర్ ఆర్ (ప్లైన్) గ్రాంట్ క్రింద రాష్ట్రంలో 26 జిల్లాలకు చెందిన 4007 కిలోమీటర్ల పొడవు కలిగిన 1299 రోడ్ల (4 వంతెనలతో కలిపి) బలోపేత పనులకురూ.2,123 కోట్ల వ్యయంతో మొదటి దశలో పరిపాలనా అనుమతి మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఇందులో భాగంగా 3.828 కిలో మీటర్ల మేర గొట్టిపాడు - ఏబీ పాలెం రహదారి బలోపేత చేయుటకు రూ.2.17 కోట్లు మంజూరు అయిందని చెప్పారు. ఈ రహదారి నిర్మాణం చేపట్టాలని సంబంధిత గ్రామ ప్రజలు అనేక సార్లు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో వినతులు సమర్పించడం జరిగిందని తెలిపారు. సమస్యకు పరిష్కారం లభించడం సంతోషదాయకం అన్నారు.

## పల్నాడు జిల్లా డి ఈ ఓ గా రామారావు బాధ్యతలు



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి (డి ఈ ఓ)గా పి.వి.జె. రామారావు గురువారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ కృతికా శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, విద్యార్థు ల హాజరు, ఉపాధ్యాయుల లోటు, మౌలిక వసతు లపై నిరంతర పర్యవేక్షణ అవసరమని కలెక్టర్ డి ఈ ఓ కు సూచించారు.

# స్వర్ణాంధ్ర ప్రగతి సూచికలు అభివృద్ధి దిశగా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా




**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** స్వర్ణాంధ్ర ప్రగతి సూచికల పై జిల్లా అధికారులు మరియు సాంకేతిక సిబ్బందికి ప్రణాళికా శాఖ సంచాలకులు ఈ రోజు శిక్షణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ రంగాలలో మెరుగైన పాలన మరియు అభివృద్ధిని పర్యవేక్షిం చడానికి కీలక పనితీరు సూచికలు ఉపయోగిస్తుంది. ఈ సూచికలు ప్రభుత్వ పనితీరును అంచనా వేయడానికి మరియు 'స్వర్ణాంధ్రఏ2047' వంటి లక్ష్యాలను సాధించడానికి మార్గనిర్దేశం చేస్తాయి అన్నారు. ప్రధాన పనితీరు సూచికలకు సంబంధిం చిన సమాచారం పర్యవేక్షణకు 200 పైగా ప్రభుత్వ విభాగాలు, అర్బన్ లోకల్ బాడీస్ కోసం పనితీరు సూచికలను ప్రభుత్వం గుర్తించిందని, వీటిని ముఖ్యమంత్రి మరియు ఇతర ఉన్నతాధి కారులు నెలవారీ, త్రైమాసిక మరియు వార్షిక ప్రాతిపదికన సమీక్షిస్తారని జిల్లా కలెక్టరు తెలిపా రు. రంగాల వారీగా సూచికలు వ్యవసాయం, పరిశ్రమలు, సేవలు, ఆర్థిక వ్యవస్థ, విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయా లు, పరిశుభ్రత మరియు ఇ-పరిపాలన వంటి కీలక రంగాలలో ఈ కీలక పనితీరు సూచిక లను అమలు చేస్తున్నారని జిల్లా కలెక్టరు తెలిపారు. పనితీరు కొలమానా లను పర్యవేక్షించడానికి 'స్వర్ణాం ధ్ర 2047' కీలక పనితీరు సూచికల పోర్టల్ ద్వారా జిల్లా మరియు మండలాలోని వివిధ రంగాలలో పురోగతిని పర్యవేక్షించడము, విశ్లేషించి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. ప్రణాళిక విభాగం సంచాలకులు ఆర్.రాంబాబు అధికారులతో మాట్లాడుతూ గ్రేడింగ్ వ్యవస్థ లక్ష్యాలను 100% సాధించిన మిషన్లు/విభాగాలకు అద్భుతంగా పనిచేసిన వారికి (90%-100%) ఎం ముందు వరుసలో ఉన్నవారికి (75%-89%) ఎ ప్రదర్శనకా రుడు (50%-74%) బి ఆశించేవాడు (50% కన్నా తక్కువ) సి గ్రేడ్ ఇవ్వబడుతుంది అన్నారు. ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాలు మరియు కార్యక్రమాల పురోగతిని పర్యవేక్షించడానికి ఈ కీలక పనితీరు సూచికలు ఉపయోగపడతాయి తెలియ జేశారు ఈ కార్యక్రమములో జిల్లా అర్థగణాంక అధికారి పి.మాలతీ దేవి, జిల్లా అధికారులు, తదితర అధికారులు పాల్గొన్నారు.



## భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు

### - తహశీల్దార్ దినేష్ రాఘవేంద్ర



**మంగళగిరి మేజర్ న్యూస్ :** ముక్కోటి పర్వదినం సందర్భంగా నృసింహ స్వామివారి ఉత్తర ద్వారా దర్శనానికి తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుం డా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ దినేష్ రాఘవేంద్ర సూచించారు. గురువారం నగరంలోని శ్రీ లక్ష్మీనృసింహస్వామి ఆలయ ఆవరణలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో ముక్కోటి ఏకాదశి పర్వదినం ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ దినేష్ రాఘవేంద్ర మాట్లాడుతూ... ఈనెల 30వ తేదీన మంగళగిరి లో వేంచేసియున్న శ్రీపానకాల లక్ష్మీనరసింహస్వామి ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గత యేడాది ఏమైనా లోపాలు జరిగి ఉంటే వాటిని సమీక్షించుకుంటూ తిరిగి పునరావృత్తం కాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా స్వామి వారి శంఖుతీర్థ పంపిణీ విషయంలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని, ప్రతి ఒక్క భక్తుడు స్వామి వారిని, అమ్మవారిని ప్రశాంతంగా దర్శించుకునే విధంగా దేవాదాయ శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆలయ సహాయ కమిషనర్ కోగంటి సునీల్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, పట్టణ ఎస్ఐ రవీంద్ర నాయక్, ఇందిరానగర్ యూపీ హెచ్ సీ వైద్యాధికారిణి డాక్టర్ పి. అనూష తో పాటు పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకులకు పోలీసుల నోటీసులు



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** పల్నాడు దాచేపల్లి లోని పలువురు వైసిపి నాయకులకు పోలీసులు నోటీసులు అందజేశారు.పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గుండ్లపాడు వద్ద మే 24 వ తేదీన జరిగిన జంట హత్యల కేసులో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గురువారం మాచర్ల కోర్టు లో లొంగిపోయిన మాచర్ల మాజీ ఎమ్మెల్యే, పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి లకు సంఘీభావం తెలిపేందుకు మాచర్ల వెళతారనే కారణం తో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు దాచేపల్లి పోలీసులు పట్టణంలోని నగర పంచాయతీ ఛైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, మాజీ ఛైర్మన్ మునగా రమాదేవి పున్నారావు,ఇతర నాయకులకు గురువారం తెల్లవారుజామున వారి ఇళ్లకు వెళ్లి పోలీసులు నోటీసులు అందించినట్లు సాంబయ్య తెలిపారు.ముందస్తు శాంతి భద్రతలలో భాగం గా మాచర్ల లో 144 సెక్షన్,30 పోలీసు యాక్ట్ అమలు లో ఉన్న నేపథ్యంలో ఇద్దరు కంటే ఎక్కువ మంది గుమిగూడకూడదనే నిబంధనలు అమలు ఉన్న నేపథ్యంలో నిబంధనలు అతిక్రమించి మాచర్ల కు వెళితే చట్టపరమైన చర్యలు తీసుకుం టామని నోటీసుల్లో ఉన్నట్లు వారు తెలిపారు.కూటమి ప్రభుత్వం లో అంబే డ్కర్ రాజ్యాంగం బదులు రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతుంది చెప్పేందు కు ఈ నోటీసులే నిదర్శనమని వైసిపి నాయకులు వ్యాఖ్యానించారు.

## బుసినెస్ డెవలప్మెంట్ అసోసి యేట్ ఉద్యోగా లకు ఎంపికైన భావన డిగ్రీ కాలేజ్ విద్యార్థులు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట లోని భావన డిగ్రీ కాలేజ్ (విక్టరీ డిగ్రీ కాలేజ్ ) నందు అవేరిక్సిస్ సొల్యూషన్స్ కంపెనీ మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండే షన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూ లో విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఎంపికల్లో 11 మంది ఉద్యోగాలు సాధించారని భావన డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పి. వేణు గోపాల్ తెలియజే శారు. కంపెనీ హెచ్ ఆర్స్ అవినాష్ మరియు చందన ఎపికలు చేపట్టగా 85 మంది విద్యార్థు లు హాజరు అయ్యారని వీరిలో 11 మంది బుసి నెస్ డెవలప్మెంట్ అసోసి యేట్ ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని, వీరికి 3-5ఎల్ పి ఎ వార్షిక వేతనం అందుతుందని తెలియజేశారు. ఈ సంవత్సరం 100% ఉద్యోగాలు ఇప్పించామని ఉద్యోగ కల్పనాధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజి సెక్రటరీ అండ్ కరస్పాం డెంట్ ఒద్దుల సుబ్బారెడ్డి డైరెక్టర్ మైనీడి శ్రీనివాస రావు, ప్రిన్సిపాల్ పి.వేణుగోపాల్ మరియు ఉద్యోగ కల్పనాధికారి డి. శివ గణేష్ మరియు కంపెనీ హెచ్ ఆర్స్ అవినాష్,చందన మరియు పుష్పలతో కళా శాల అద్యాపక అద్యాపకేతర సిబ్బంది పాల్గొని ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## విజ్ఞాన్ బాల మహోత్సవంలో మన్నెం పుల్లారెడ్డి విద్యార్థుల ప్రతిభ



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** విజ్ఞాన్ బాల మహోత్సవం ఆటల పోటీల్లో సెయింట్ జోసెఫ్ స్కూల్ రెంటచింతలలో జరిగిన ఈ పోటీలలో పల్నాడు ఏ,బి జోన్స్ స్థాయిలో డిసెంబర్ 8 నుండి డిసెంబర్ 10 వరకు సెయింట్ జోసెఫ్ స్కూల్లో జరిగిన ఈ పోటీలలో వివిధ పాఠశాల నుండి 1500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అథ్లెటిక్స్ విభాగంలో మన్నెం పుల్లారెడ్డి స్కూల్ విద్యార్థులకు మొత్తం 7 పతకాలు సాధించారు. వాటిలో 5 గోల్డ్, 2 సిల్వర్ సాధించారు. U-17 విభాగంలో యమ్ నాగ అజయ్ షాట్పుట్ లో 2వ స్థానం, లాంగ్ జంప్ లో మొదటి స్థానం సాధించారు. ఎస్ డి సుహానా 100 మీటర్లు రన్నింగ్ సెకండ్ ప్లేస్, 400 మీటర్లు రన్నింగ్ ఫస్ట్ ప్లేస్ సాధించారు. మనీషా U-14 లాంగ్ జంప్ ఫస్ట్ ప్లేస్, దనిత U-14 షాట్ పుట్ ఫస్ట్ ప్లేస్, ఏ అఖిలప్రియ 4-100 మీటర్స్ రిలే ఫస్ట్ ప్లేస్, వైష్ణవి ఎస్ డి సుహానా ,మనీషా తో కలిపి రిలే ప్రథమ స్థానం సాధించారు. ఈ పోటీలలో పాల్గొని గెలిచిన వారికి వ్యక్తిగత విభాగంలో ప్రథమ స్థానం వచ్చిన వారికి రూ. 1000 రూపాయలు, ద్వితీయ స్థానం వచ్చిన వారికి రూ.750 రూపాయలు సర్టిఫికెట్, షీల్డు విజ్ఞాన్ యూనివర్సిటీ వారు అందించారు. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శంకర నారాయణ, ఫస్ట్ అసిస్టెంట్ ఎస్ హనుమంతరావు, వ్యాయామ ఉపాధ్యాయులు కె డానియల్, మోహనకుమారి, సౌజన్య, ఇమాన్యుల్ రాజు, గోపి పవిత్ర విద్యార్థులను అభినందించారు.

# మాలల హక్కుల పరిరక్షణ సమితి ధ్యేయం






**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** మాలల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గుంటూరు నందు “మాలల హక్కుల పరిరక్షణ సదస్సు” రాష్ట్ర అధ్యక్షులు బుస్సా రత్న ప్రసాద్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. గుంటూరు జిల్లాలో మాల సమాజ అభ్యున్నతికి శ్రమిస్తున్న అన్ని సంస్థలు, సంఘాల ముఖ్య నాయకులు, సమాజ సేవకులు, సామాజిక కార్యకర్తలు మరియు రిటైరైన మాల ఉద్యోగ నాయకులు పెద్ద సంఖ్యలో సదస్సు లో పాల్గొని విజయవంతం చేశారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మాలల పట్ల అనుసరిస్తున్నటువంటి వివక్షపూరిత విధానాలను సదస్సు ముక్తకంఠంతో ఖండించింది. అశాస్త్రీయమైన వర్గీకరణ ద్వారా, నూతన రోస్టర్ సిస్టం ద్వారా మాలలకు విద్యా ఉద్యోగ అవకాశాలు, ఉద్యోగంలో ప్రమోషన్లు లేకుండా చేయటం, వందలాదిమంది అధికారులకు వైయస్సార్సీపి పార్టీ బురద జల్లి పోస్టింగులు ఇవ్వకుండాను, ఇచ్చినా ప్రాధాన్యత లేని పోస్టులు ఇవ్వడం లాంటి చర్యల ద్వారా కూటమి ప్రభుత్వం మాల కులం పై చేస్తున్న ఏకపక్ష దాడిగా గర్హించింది. యూనివర్సిటీలలో 75% ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకపోవడంతో పాటు ఈ విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు కూడా జరుపకపోవడం, పిపిపి విధానంలో మెడికల్ కాలేజీ లను తమ వర్గీయులకు కట్టబెట్టడం ద్వారా మాలలకే కాక బడుగు వర్గాలందరికీ ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలను హరించి వేయడాన్ని నిరసిస్తూ మాలలతో పాటు బడుగు వర్గాలందరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సదస్సులో మాలల హక్కుల బలోపేతం, సామాజిక -ఆర్థిక పురోగతి, విద్య-ఉద్యోగ అవకాశాలు, కొత్త తరం మాల యువత శిక్షణ, మరియు సంఘ ఏకతపై విస్తృత చర్చలు జరిగాయి.సమావేశంలో పాల్గొన్న నాయకులు ఏకగ్రీవంగా పలు అంశాలను తీర్మానించారు. మాలలపై జరుగుతున్న వివక్ష, అన్యాయాలపై సమిష్టిగా పోరాడాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల దృష్టికి మాలల సమస్యలను సమగ్రంగా తీసుకెళ్ళి, వాటి పరిష్కారానికి పోరాడటానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని తీర్మానం చేయడం జరిగింది. మాల యువతకు శిక్షణ, కోచింగ్, ఉపాధి అవకాశాల కోసం ప్రత్యేక కార్యక్రమాలు మాలల ఏకతను బలోపేతం చేసి అన్ని సంస్థలు పరస్పరం సమన్వయంతో పని చేయడం సమాజ అభివృద్ధి కోసం జిల్లా స్థాయి యాక్షన్ ప్లాన్ తయారు చేయడం లాంటి తీర్మాలను ఆమోదించారు. సదస్సు ముగింపులో, మాలల హక్కుల పరిరక్షణ సమితి ప్రతినిధులు, జిల్లా లోని అన్ని మాల సంస్థలతో కలిసి సంఘటితంగా పనిచేస్తూ, మాల సమాజ అభివృద్ధి కోసం సమగ్ర కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ప్రకటించారు.

## అంజుమన్ నూతన షాపింగ్ కాంప్లెక్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ. నరేంద్ర కుమార్

### మైనారిటీ ల అభివృదే కూటమి ప్రభుత్వ లక్ష్యం





**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు పట్టణం లో నూతనంగా నిర్మించిన అంజుమన్ షాపింగ్ కాంప్లెక్స్ ను పొన్నూరు శాసనసభ్యులు సంఘం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ తక్కువ వ్యవధిలో షాపింగ్ సముదాయ నిర్మాణాన్ని పూర్తి చేసిన అంజుమన్ కమిటీకి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా షాపింగ్ సముదాయానికి ఉదారంగా దాతలు చేసిన సహాయాన్ని ఈ సందర్భంగా ప్రత్యేకంగా కొనియాడారు పొన్నూరు పట్టణంలోని అంజుమన్ కమిటీ అభివృద్ధి కోసం రెండు లక్షల రూపాయల వ్యక్తిగత విరాళం ప్రకటించారు.మైనార్టీల అభివృద్ధి ధ్యేయంగా కూటమి పార్టీ, మా కుటుంబం పనిచేస్తుందన్నారు. నియోజకవర్గ పరిధిలో మైనారిటీల అవసరాలకు కావాల్సిన కమ్యూనిటీ భవనాల నిర్మాణాన్ని త్వరలో చేపడతాం అన్నారు. ముస్లిం మైనారిటీలలో అర్హులైన నిరుద్యోగులకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఏర్పాటు చేస్తాం అన్నారు. యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా శ్రద్ధ వహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఎంతగానో ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక నియోజకవర్గ పరిధిలో ఉన్న మైనార్టీల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాం అన్నారు. ఈ కార్యక్రమంలో అంజుమాన్ అధ్యక్షులు మగ్బూల్ బేగ్ కమిటీ సభ్యులు, పొన్నూరు పట్టణ, మండల ముస్లిలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశ్నించే వారినల్లా అరెస్టు చేస్తే జైళ్ళు చాలవన్న ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి

### అపహాస్యం పాలవుతున్న ప్రజాస్వామ్యం - మాజీ మంత్రి మెరుగు నాగార్జున



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చీకటి పాలన నడుస్తుందని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి ఆరోపించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఏ కార్యక్రమం చేపట్టినా పోలీసులతో అక్రమ అరెస్టులకు పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా ప్రశ్నించే వారందరినీ అరెస్టు చేసుకుంటూ పోతే జైళ్ళు చాలవన్న వాస్తవాన్ని గుర్తెరిగి మసలుకోవాలని హితవు పలికారు. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆయన సోదరుడు గురువారం మాచర్ల కోర్టులో లొంగిపోనున్న నేపథ్యంలో గుంటూరు పోలీసులు ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డికి నోటీసు జారీ చేశారు. మాచర్లలో 144సెక్షన్, పోలీస్ 30 యాక్ట్ అమలులో ఉన్న కారణంగా మాచర్ల వెళ్ళరాదంటూ విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉంటే చంద్రమౌళినగర్‌లోని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ఇంటికి పోలీసులు చేరుకున్నారన్న వార్త తెలుసుకున్న పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మాజీ మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ, కూటమి పాలనలోని రాష్ట్ర చరిత్రలో గల చీకటి రోజుల్లో ఇదొకటని విమర్శించారు. చంద్రబాబు పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడుపై అక్రమ కేసులు నమోదు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కోర్టు ఆదేశాలతో లొంగిపోతున్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని తాము పరామర్శిస్తే తప్పేంటని ఆయన నిలదీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ఇంటి వద్దకు చేరుకున్న వారిలో పార్టీ సీఈసీ సభ్యులు మందపాటి శేషగిరిరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి, లీగల్ సెల్ రాష్ట్ర నేత పోలూరి వెంకటరెడ్డి, బార్ కౌన్సిల్ మెంబర్ బ్రహ్మారెడ్డి, గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్లు అచ్చాల వెంకటరెడ్డి, షేక్ రోషన్, పడాల సుబ్బారెడ్డి, దూపాటి వంశీ, పాపతోటి అంబేద్కర్, బోడపాటి కిషోర్, మార్కెట్ బాబు, వలి వీరారెడ్డి, పలువురు పార్టీ నేతలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## టిడిపి కార్యకర్త మృతదేహానికి నివాళులర్పించిన రమేష్



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** స్థానికంగా నివాసం ఉంటూ బొంతలు కుట్టుకుని జీవనం సాగిస్తున్న టిడిపి కార్యకర్త సుబోజి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అర్తిమల రమేష్ ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సూచనలతో పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు,మాజీ ఎంపీపీ గల్లా బాబురావు పాల్గొని నివాళులర్పించారు.

## గర్భిణీలకు పౌష్టికాహారం అందించిన కాంతారావు, రూతమ్మ కుటుంబీకులు అభినందనలు



**అమరావతి మేజర్ న్యూస్ :** గర్భిణీలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, పౌష్టికాహారముతో కూడిన ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని సామాజిక ఆరోగ్య కేంద్రం సూపర్డెంట్ డాక్టర్ వెంపటి రవికుమార్ అన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అమరావతిలోని సామాజిక ఆరోగ్య కేంద్రం నందు జనచైతన్య సమితి ఆధ్వర్యంలో గుంటూరుకు చెందిన గుడిపూడి కాంతారావు, రూతమ్మ కుమారులు సాగర్ బాబు, ఆదిశేఖర్ సహకారంతో వైద్య పరీక్షలు నిమిత్తం ఆస్పత్రికి వచ్చే గర్భవతులు ఆకలితో వెళ్లకూడదనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన పౌష్టికాహారాన్ని మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ గర్భిణీలు పాటించే జాగ్రత్తలతోనే శిశువు ఆరోగ్యం ముడిపడి ఉంటుందని మంచి మనసుతో సహకారం అందించిన కాంతారావు కుటుంబ సభ్యులు అభినందనీయులని అన్నారు. తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి భాష్యం ఆంజనేయులు మాట్లాడుతూ జన చైతన్య సమితి చేస్తున్న సామాజిక కార్యక్రమాలకు తాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. గర్భిణీలకు పౌష్టికాహారం అందించడంలో తమకు అవకాశం కల్పించిన జన చైతన్య సమితికి తమ వంతు సహకారం ఉంటుందని దాత గుడిపూడి సాగర్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చయ్యపాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు,జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు, కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు,వెరిచర్ల దేవకుమార్,గుడిపూడి విశాల్, దాసరి కారుణ్యబాబు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు,అనురాధ, అరుణ, రాణి,షేక్ అక్మల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణీలకు పెరుగన్నం రాగి జావా కోడిగుడ్లు, యాపిల్ కాయలు, ద్రాక్ష పండ్లు,అరటి పండ్లు, కమలా కాయలు, ఖర్జూర పండ్లు, డ్రైఫ్రూట్ లడ్లు, వేరుశనగ విత్తనాల లడ్డులు, నేతి సున్నుండలను గర్భిణీలకు పంపిణీ చేశారు.

## భవిష్యత్తు పై ప్రణాళిక లేకే వందేమాతరం పై రచ్చ



**పొన్నూరు మేజర్ న్యూస్ :** దేశాన్ని భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా సస్త్ర సాంకేతిక రంగాల్లో పురోగమింపజేసే ప్రణాళికలు లేకనే గత పన్నెండేళ్లుగా ప్రధాని మోదీ గతాన్ని ప్రస్తావిస్తూ పబ్బంగడుపుతూ ఉంటారని, ఈ క్రమంలోనే ఇప్పుడు పార్లమెంటులో వందేమాతరం పై రచ్చ చేస్తున్నారని పొన్నూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందే దిలీప్ అన్నారు. గత నాలుగు రోజులుగా దేశ పార్లమెంటులో పాలక బిజెపి వందేమాతరం పై చర్చకు సమయాన్ని వృదాచేస్తూ అవసరమైన సమస్యలను ఉద్దేశ్యపూర్వకంగా ప్రక్కదోవ పట్టిస్తున్న వైనాన్ని దుయ్యబట్టింది దిలీప్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేవాలయంగా భావించే పార్లమెంటులో గత పన్నెండేళ్లుగా బిజెపి మరియు దాని మిత్రపక్షాలు ప్రజాసమస్యలను గాలికొదిలేసి ఉద్దేశ్యపూర్వకంగా గతాన్ని పదేపదే చర్చకు తెస్తూ నెహ్రూ, ఇందిరా, రాజీవ్ లపై అసత్యప్రచారానికి తెగబడుతూ ప్రజల్లో విద్వేషాలను రెచ్చగొట్టటమంటే ప్రజాధనం దుర్వినియోగపరచటమే అని, మోదీ-షా ద్వయం బెంగాల్ ఎన్నికలకు పార్లమెంటు నుండే కసరత్తు ప్రారంభించే ప్రయత్నంలోనే వందేమాతర గేయం పై చర్చకు తెరలేపారని, కాంగ్రెస్ మరియు ఇతర ప్రతిపక్ష పార్టీల ఎంపీలు బిజెపి ని మోదీ-షా లను తూర్పారబట్టటంతో చర్చను వాయిదా వేశారని, ప్రజాస్వామ్య వ్యవస్థలను కూనిచేస్తున్న వైనంపై లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ విసిరిన సవాలును సవీకరించి బహిరంగ చర్చకు రావాలని, వచ్చి ఈ దేశంలో ప్రధాన సమస్యలైన నిరుద్యోగం, ప్రశ్నపత్రాల లీకేజీలు, ఉద్యోగ భద్రతా, మత్తుపదార్థాల నియంత్రణ, సర్, ఓట్ చోరీ, ఎలక్షన్ కమిషనర్ ఎన్నిక మొదలైన వాటిపై చర్చకు రావాలని పిలుపునిచ్చారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం చీఫ్ విప్ జీవీ ప్రజాదర్బార్



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై గురువారం ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయ%శీ% లో 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపాయి. ప్రజా దర్బార్ కు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 09.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా సమస్యలు ఉన్నవారు నేరుగా చీఫ్ విప్ జీవీని కలసి సమస్యలు వివరించవచ్చని ఆయన కార్యాలయం ప్రతినిధులు సూచించారు. వినుకొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని 5మండలాల నుంచి ప్రజలు ప్రజాదర్బార్ కు తరలివచ్చి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి వద్ద విజ్ఞాపన పత్రాలు చీఫ్ విప్ జీవి స్వయంగా స్వీకరించి సాధ్యమైనంత మేరకు తక్షణమే పరిష్కారాలు చూపిస్తారని పేర్కొన్నారు. మిగిలిన వాటికి వినతుల ద్వారా వచ్చే సమస్యలు ఇక్కడి నుంచే విభాగాల వారీగా విభజించి సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.

## వృద్ధుని అదృశ్యం పై ఫిర్యాదు



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి చినకాకాని ఎన్నారై వైద్యశాల లో చికిత్స పొందుతోన్న ఓ వృద్ధుడు అదృశ్యమయ్యాడు. మంగళగిరి రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు...భట్టిప్రోలు మండలం ఓలేరు గ్రామానికి చెందిన పెట్ల దీక్షితులు (75) అనారోగ్యంతో బాధపడుతుండటంతో కుటుంబ సభ్యులు గత కొన్ని రోజుల క్రితం చికిత్స నిమిత్తం చిన కాకాని ఎన్నారై ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతోన్న వృద్ధుడు దీక్షితులు మంగళవారం సాయంత్రం అదృశ్యమయ్యాడు. దీంతో కుటుంబ సభ్యులు గురువారం మంగళగిరి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వృద్ధుడు దీక్షితులు ఆచూకీ తెలిసినవారు తమకు సమాచారాన్ని అందించాలని మంగళగిరి రూరల్ పోలీసులు కోరారు.

## పాఠశాల సిబ్బందికి నిత్యవసర సరుకులు పంపిణీ




**దుగ్గిరాల ,మేజిన్ న్యూస్** .దుగ్గిరాల గ్రామంలోని బాలికోన్న.త పాఠశాలలోని ఆయమ్ములకు, నైట్ వాచ్మేన్ లకు నిత్యావసర సరుకులను%శ్రీ% పసుపులేటి గణేష్ అందజేశారు .పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ శోభా దేవి ఆధ్వర్యంలో ఆయమ్ములకు నైట్ వాచ్ మెన్ కు నిత్యవసర సరుకులు ను. పంపిణీ చేశారు . ఆయన అందజేశారు నిత్యవసర వస్తువులను అందుకున్న ఆయమ్మలు నైట్ వాచ్మెన్లు అభినందనలు తెలిపారు.

## మనోబంధు పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా రెవెన్యూ అధికారి ఏకా. మురళి




**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** అనాథ, మానసిక దివ్యాంగుల సేవలో మనోబంధు ఫౌండే షన్, రెడ్‌క్రాస్ సంస్థతో కలిసి పనిచేయడం అభినందనీయ మని జిల్లా రెవెన్యూ అధికారి ఏకా. మురళి తెలియజేశారు. నరసరావుపేట లో గురు వారం కలెక్టరేట్ జిల్లా రెవెన్యూ అధికారి కార్యాల యంలో మనోబంధు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ మనో బంధు ఫౌండేషన్, రెడ్‌క్రాస్ సంస్థలు సమా జంలోని అత్యంత అవసరమైన మానసిక దివ్యాంగులకు అండగా నిలిచి స్ఫూర్తి కలిగిస్తు న్నాయన్నారు. మానసిక దివ్యాంగుల పునరావాసం కోసం ప్రభుత్వం, పోలీస్ శాఖ, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయడం వల్ల మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఈ అంబు లెన్స్ ద్వారా జిల్లాలో రోడ్లపై నివసిస్తున్న మానసిక దివ్యాంగులను గుర్తించి వారికి ఆహారం, వైద్యం, ఆశ్రయం వంటి సేవలు అందించేందుకు వీలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఏకా మురళి, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ యం ఆర్ శేషగిరి రావు, మనో బందు ఫౌండేషన్ ఫీల్డ్ సూపర్వై జర్ బాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గి మండలంలో మిరప రైతులకు శాస్త్రీయ శిక్షణ



**దుర్గి మేజర్ న్యూస్ :** మండలంలోని అడిగొప్పుల మరియు ముటుకూరు గ్రామాల్లో గురువారం మిరప పంటలో వచ్చే రసం పీల్చే పురుగుల నియంత్రణ, సమగ్ర సస్యరక్షణ చర్యలు, పోషక యాజమాన్యం వంటి అంశాలపై రైతులకు విస్తృత స్థాయి శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జంగమహేశ్వరపురం హెడ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్త డా. వి. సైదా నాయక్ ప్రధాన వనరువక్తగా పాల్గొన్నారు.మిరప పంటలో నల్ల తామర పురుగు, తెల్లదోమ, నల్లి, పేను బంక వంటి రసం పీల్చే పురుగులు ఆకుల అడుగు భాగాన గుంపులుగా చేరి రసం పీల్చడంతో పంట తీవ్ర నష్టానికి గురవుతుందని ఆయన వివరించారు. వీటి దెబ్బతినే లక్షణాలు గురించి మాట్లాడుతూ, ఆకులపై చిన్న బొబ్బలు ఏర్పడటం, ఆకుల అంచులు పైకి ముడుచుకోవడం, లేత ఆకుల పెరుగుదల తగ్గిపోవడం, మొక్కలు గిడసబారటం, పూత రాలిపోవడం, పిండి ఏర్పడకపోవడం, ఆకులు ఇటుక రంగులోకి మారడం వంటి సమస్యలు విస్తృతంగా కనిపిస్తాయని చెప్పారు. మిరప పూతల్లో సాధారణంగా కనిపించే తామర పురుగుల కంటే 15–20 వరకు భిన్నమైన తామర పురుగులు పూతలో ఉండి పుప్పొడి, ఆకుల రసాన్ని పీల్చి అధిక నష్టం కలిగిస్తున్నట్లు తెలిపారు. సామూహిక నియంత్రణే కీలకం పురుగు ఉధృతిని అంచనా వేసేందుకు, నియంత్రించేందుకు పొలాల్లో ఎకరాకు 20 నీలి, 20 పసుపు రంగు జిగురు అట్టలు ఏర్పాటు చేయడం చాలా ప్రభావవంతమని తెలిపారు. ప్రారంభ దశలోనే రైతులు చర్యలు తీసుకుంటే పంట నష్టాలను గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు. అజీవ, జీవ ఆధారిత నియంత్రణ చర్యల వివరాలను తెలియజేస్తూ, అజాడిరక్టిన్ 10,000 పి పి యం – 2 మి.లీ.,సర్ఫ్/ట్రైటాన్ – 0.5 గ్రా. లను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు.అదేవిధంగా జీవ నిరోధకాల్లో బవేరియా బసియానా – 5 గ్రా., వర్టిసిలియమ్ లేకాని – 5 గ్రా., పంచగవ్య – 30 మి.లీ. ద్రావణం పిచికారి చేయడం ద్వారా మంచి ఫలితాలు కనిపిస్తాయని తెలిపారు.పురుగు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు మార్చిమార్చి వాడాల్సిన ప్రభావవంతమైన మందుల జాబితాను తెలియజేశారు:ఫిప్రోనిల్ 80 డబ్ల్యు జి – 40–50 గ్రా. ఎసిటామిప్రిడ్ 20 ఎస్పీ – 40–50 గ్రా., సైయాంట్రానిలిప్రోల్ – 240 మి.లీ.,ఇమిడాక్లోప్రిడ్ 40 ఫిప్రోనిల్ 40 డబ్ల్యు జి – 40–50 గ్రా. పోషక యాజమాన్యం పూత, పింద దశల్లో కీలకం గురజాల ఉద్యానవన శాఖ అధికారి వై. మోహన్ మాట్లాడుతూ, మిరప పంట ప్రస్తుతం పూత, పింద, కాయ దశల్లోనిండా ఉండడంతో మొక్కల పెరుగుదల, దిగుబడి మెరుగుపర్చేందుకు సూక్ష్మపోషకాలు అత్యవసరమని చెప్పారు. పొటాషియం నైట్రేట్ 5 గ్రా., ఫార్ములా–4 5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేస్తే మొక్కల ఎదుగుదల గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. ప్రతి ఎకరాకు 20 పసుపు, 20 నీలిరంగు జిగురు అట్టలు తప్పనిసరిగా అమర్చుకోవాలని అన్నారు. అధికారుల ఆధ్వర్యంలో విజయవంతంగా కార్యక్రమంఈ శిక్షణ కార్యక్ర మాన్ని దుర్గి మండలం వ్యవసాయ శాఖ అధికారి అమీర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ ఉద్యాన అసిస్టెంట్లు లక్ష్మీ, అబ్దుల్లా, దివాకర్, కోటయ్య, పార్థుతోపాటు ప్రాంతానికి చెందిన పలువురు రైతులు శిక్షణలో పాల్గొని ప్రయోజనం పొందారు.

## మాజీ ఎమ్మెల్యే శివకుమార్ ను అడ్డుకున్న పోలీసులు



**తెనాలి, మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ను గురువారం తెనాలిలో పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు ఆయన ఇంటికి చేరుకుని మాజీ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి ఇక్కడ ఉన్నట్లు సెల్ టవర్ ద్వారా సమాచారం ఉందని, ఇంటిని సోదా చేయాలని తెలిపారు. ఇంతలో బయటకు వచ్చిన శివకుమార్‌ను బయటకు వెళ్ళేందుకు అనుమతి లేదని టుటౌన్ సీఐ రాములు నాయక్ తెలిపి ఆయనను అడ్డుకున్నారు. తనను ఎందుకు అపుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. తాము పోలీసులమని ఏదైన చేసే హక్కు ఉంటుందని ఆయన అత్యుత్సహం ప్రదర్శించారు. ఇది మంచి పద్ధతికాదని, తనను ఎందుకు అడ్డుకుంటున్నారో చెప్పాలని కోరారు. సీఐ సమాధానం చెప్పకుండా హౌస్ అరెస్ట్ నోటీసులు తీసుకోవాలని తెలిపారు. తాను తీసుకోనని తనకు వేరే పని ఉందంటూ బయటకు నడుచుకుంటూ వచ్చారు. ఆయనను పోలీసులు అడ్డుకుని ఎక్కడికి వెళ్లవద్దని భీష్మించారు. దీంతో ఇరువురి మధ్య గంటకుపైగా వాగ్వివాదం జరిగింది. ఇంతలో ఆయన తన కారు ఎక్కడటంతో కారుకు అడ్డుగా సీఐ నిలుచున్నారు. అప్పటికే అక్కడకు పెద్ద సంఖ్యలో చేరుకున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు శివకుమార్‌కు అండగా నిలిచారు. పోలీసుల వలయన్ని ఛేదించుకుని గంగానమ్మపేటలోని పార్టీ కార్యాలయంకు చేరుకున్నారు. చేసేదిలేక పోలీసులు అక్కడి నుంచి వెళ్ళిపోయారు. పార్టీ కార్యాలయం వద్ద శివకుమార్ విలేకరులతో మాట్లాడుతూ ప్రశాంతతకు మారుపేరుగా తెనాలి ఉంటుందని, అలాంటి పట్టణాన్ని కలుషితం చేయాలని చూస్తే సహించేదిలేదని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం పోలీసులతో రాజ్యం చేయాలని చూస్తున్నదని ఆరోపించారు. బయపడే వారు ఎవరు లేరని తెలిపారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి తన ఇంట్లో ఉన్నారని పోలీసులు అత్యుత్సహం ప్రదర్శించటాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. దీనికి మంత్రి నాదెండ్ల మనోహర్ బాధ్యత వహించాలన్నారు. వైఎస్సార్‌సీపీ పాలనలో ఇలాంటి వాటికి తావుఇవ్వలేదనే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. పోలీసులు ఇదేవిధంగా వ్యవహరిస్తే వారి ఆక్రమాలను బయటపెట్టడానికి కూడ వెనుకాడబోమని హెచ్చరించారు. శాంతిబధ్రతలను కాపాడే విషయంలో తమ పార్టీ నాయకులు ఎప్పుడు ముందుంటారని, ఎవరో మెప్పుకోసం పోలీస్ అధికారులు అత్యుత్సహం ప్రదర్శిస్తే చూస్తు ఊరుకోబోమన్నారు. పోలీసుల ప్రవర్తనపై మంత్రి మనోహర్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తమను ఎంత అడ్డుకుంటే అంత ఉత్సహంగా ముందుకు వెళ్తామనే ధీమాను వ్యక్తం చేశారు. పోలీసులు పద్ధతి మార్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ ధర్మరాజుల చెన్నయ్య, కౌన్సిలర్‌లు గుంటూరు కోటేశ్వరరావు, పేరం సంజీవరెడ్డి, యాతాటి అనీల్, షేక్ దుబాయ్ బాబు, కో అప్షన్ సభ్యుడు పెచ్చింగ్ సుభాని, మహిళ నేతలు షేక్ జకీరా, షేక్ నాగూర్‌బీ, నాయకులు కఠారి హరీష్, పెద్దలంక వెంకటేశ్వరరావు, బూరెల దుర్గ, అత్తోట చంటి, బొమ్ము నాగిరెడ్డి, కాకి దేవసహాయం, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నరసరావుపేటలో స్వాతి షాపింగ్ మాల్ పునఃప్రారంభం




ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట
ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేటలోని కోట సెంటర్‌లో గల స్వాతి షాపింగ్ మాల్ గతంలో అగ్నిప్రమాదానికి గురైన సందర్భంలో పూర్తిగా దెబ్బతిన్న నిర్మాణాన్ని రీ–మోడలింగ్ చేసి సరికొత్త ఆధునిక రూపంతో బుధవారం అంగ రంగం వైభవంగా పునఃప్రారం భించారు. పునఃప్రారంభోత్సవ కార్యక్రమంలో నరసరావు పేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని స్వాతి షాపింగ్ మాల్‌ను ప్రారంభించా రు. ప్రముఖ సినీ నటి అనసూయ భరద్వాజ కూడా విశిష్ట అతిథిగా హాజరై కార్యక్రమానికి మరింత ఉత్సాహం తెచ్చారు. అగ్నిప్రమాదం తర్వాత భవనాన్ని అత్యాధునిక సౌకర్యాలతో, అంత్యంత భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా తిరిగి నిర్మించినట్లు మాల్ యాజ మాన్యం తెలిపారు. కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఈ షాపింగ్ మాల్ పట్టణ ప్రజలకు ఒకే చోట అన్ని రకాల వస్త్రాలను అందుబాటులోకి తెచ్చింది. పున ప్రారంభం సందర్భంగా ఆకర్షణీయమైన డిస్కౌంట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు, వ్యాపారవేత్తలు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన బీజేపీ నాయకులు





అమృత్ పథకం క్రింద 12.6 కోట్లతో రైల్వే స్టేషన్ ఆధునీకరణపై బీజేపీనాయకుల ప్రశంసలు

**మంగళగిరి, మేజర్ న్యూస్:** అమృత్ రైల్వే స్టేషన్ పథకం క్రింద మంగళగిరి రైల్వే స్టేషన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా, స్థానిక నాయకులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు స్టేషన్‌లో జరుగుతున్న ఆధునీకరణ పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. స్టేషన్ అభివృద్ధికి కేటాయించిన రూ.12.6 కోట్ల నిధులతో ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని నూతన సదుపాయాలను నిర్మించినట్లు అధికారులు నాయకులకు వివరించారు. ప్రయాణికుల కోసం ఆధునిక వెయిటింగ్ హాల్స్, లిఫ్టులు, ఉచిత వైఫై, దివ్యాంగులకు ప్రత్యేక మార్గాలు, మహిళల కోసం ప్రత్యేక సదుపాయాలు వంటి వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తూర్పు, పడమర ముఖద్వారాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంతో స్టేషన్ రూపురేఖలు మరింత మెరుగుపడ్డాయని నాయకులు అభిప్రాయపడ్డారు.....బీజేపీ ఓబీసీ కోస్తాంధ్ర జోనల్ ఇంచార్జ్ తుల్లిమిల్లి రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ విజన్‌లో భాగంగా దేశవ్యాప్తంగా 1337 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తుండగా, మంగళగిరి స్టేషన్‌ను విమానాశ్రయ ప్రమాణాలకు ఏమాత్రం తగ్గకుండా తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం టూ వీలర్, ఫోర్ వీలర్ పార్కింగ్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసినందుకు ప్రజలు ప్రధానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మంగళగిరి పట్టణ అధ్యక్షుడు మునగాల నాగేశ్వరరావు, జిల్లా సెక్రటరీ పంచుమర్తి ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు టంకశాల ఈశ్వర్ నాయుడు, పట్టణ ఉపాధ్యక్షులు బుద్ధంటి రవికిరణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి మొండి వీరబాబు, ఓబీసీ మాజీ ప్రధాన కార్యదర్శి కొక్కిరాల యశోద కృష్ణ, గీతకార్మిక మాజీ కన్వీనర్ పడమట రాధాకృష్ణ, ఎస్సీ మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి బొక్క నరసింహారావు, రూరల్ ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వరరావు, పట్టణ కార్యదర్శులు పడమటి సురేష్, పోలిశెట్టి సోమశేఖర్, అలాగే నాయకులు ఇసుకపల్లి శంకర్ నారాయణ, కర్ర రోశయ్య, యశోద కుమార్ బాబు, పేరం వెంకటేశ్వరరావు, జొన్నాదుల కృష్ణ, మర్రివాడ కృష్ణ, చౌహాన్ సింగ్, గుంటూరు అర్బన్ మండల అధ్యక్షులు తాడిపర్తి సోమశేఖర్, మైనార్టీ నాయకులు భాషా తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతికతను అభివృద్ధికి వినియోగించండి

అంగన్వాడీ కార్యకర్తలకు సెల్ ఫోన్ ల ను పంపిణీ చేసిన శాసనసభ్యులు కన్నా

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** సెల్ ఫోన్ లోని పరిజ్ఞానాన్ని, సాంకేతికతను అంగన్వాడీల నిర్వహణ, చిన్నారుల విజ్ఞాన అభివృద్ధికి ఉపయోగించుకోవాలని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బుధవారం పట్టణం రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు అంగన్ వాడీ కేంద్రాలలో పనిచేస్తున్న కార్యకర్తలకు, సూపర్ వైజర్ లకు సెల్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఉద్యోగులకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దరువూరి నాగేశ్వరరావు, ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీలత, నియోజకవర్గంలోని అంగన్ వాడి సిబ్బంది, సూపర్వైజర్లు పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులున్నారు. లూథరన్ చర్చ్ శత వార్షిక వేడుకల్లో పాల్గొన్న కన్నా పట్టణం మెయిన్ రోడ్ నందుగల సీయోను లూథరన్ దేవాలయ శతవార్షిక మహోత్సవ వేడుకల్లో శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన మందిరం వంద సంవత్సరాల వేడుక నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. మానవాళికి క్రీస్తు చూపిన మార్గంలో మనమందరం పయనించాలన్నారు. క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు, కూటమి నాయకులు తదితరులున్నారుకూటమి నాయకులు తదితరులున్నారు.

## ఘనంగా 16 రోజుల పండుగ వేడుక



**లాలుపురం(గుంటూరు రూరల్), మేజర్ న్యూస్:** జాతీయ రహదారి లాలుపురం సమీపంలోని శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో స్వామివారి 16 రోజుల పండుగ వేడుక గురువారం ఘనంగా జరిగింది. స్వామివారికి ప్రత్యేక పూజలు, అలంకారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వామివారి భక్తులు ఉగ్గిరాల ఉదయ్ చంద్రరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాయి మంజీర నృత్యాలయం చిన్నారుల భరతనాట్యం ఆకట్టుకొంది. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## మనస్తాపంతో బావిలో దూకిన యువకుడు –గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు

**మంగళగిరి, మేజర్ న్యూస్:** తల్లి వేరొక వ్యక్తిని వివాహం చేసుకుని కాపురం చేయడం ఇష్టంలేని ఓ కన్న కొడుకు మనస్తాపంతో బావిలోకి దూకి ఆత్మ హత్యకు పాల్పడిన ఘటన మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం బసవతారక నగర్ లో చోటుచేసుకుంది. సేకరించిన వివరాల మేరకు.... బాపట్ల కు చెందిన షేక్ బాషా, మున్నీ దంపతులు గత పది సంవత్సరాల క్రితం బతుకుదెరువు నిమిత్తం మంగళగిరి– తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెంకు వలస వచ్చారు. వీరికి ఇద్దరు కుమారులు. ఈ నేపథ్యంలో గత నాలుగేళ్ల క్రితం మున్ని భర్త భాషా అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో భార్య మున్నీ మరొక వ్యక్తిని వివాహమాడి బసవతారకనగర్ లో కాపురం ఉంటోంది. ఈ నేపథ్యంలో గత వారం రోజుల క్రితం తల్లి మున్నీకి, కుమారుడు అబ్బాస్ అలియాస్ సన్నీ (24) కు గొడవ జరిగింది. దీంతో తల్లి మున్నీ నుఅకపేటకు చెందిన ఇద్దరు వ్యక్తులతో కుమారుడు అబ్బాస్ ను కొట్టించింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన అబ్బాస్ తనపై దాడికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులతో పాటు తల్లి మున్నీపై సైతం మంగళగిరి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే ఆ తరువాత ఏం జరిగిందో తెలియదు గానీ ఆనాటి నుంచి మనస్తాపానికి గురైన అబ్బాస్ ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం తన అన్న ఆషితో కలసి బహిర్భూమికి వెళ్లిన అబ్బాస్ అకస్మాత్తుగా బావిలోకి దూకాడు. జరిగిన ఘటనతో నిర్ఘాంత పోయిన అన్న ఆషి బిగ్గరగా కేకలు వేయడంతో స్థానికులు అక్కడికి చేరుకున్నారు. అప్పటికే అబ్బాస్ బావి నీటిలో మునిగిపోయాడు. దీంతో కుటుంబ సభ్యులు మంగళగిరి రూరల్ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటీన సంఘటనా ప్రాంతానికి చేరుకుని కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం యువకుడు అబ్బాస్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## మిరప పంట పరిశీలన



**యడ్లపాడు, మేజర్ న్యూస్:** మండలంలోని సొలస గ్రామంలో రైతుల మిరప పొలాలను స్థానిక ఉద్యాన పరిశోధన స్థానం లా ఫామ్ అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ సి.వెంకట రమణ, చిలకలూరిపేట ఉద్యాన అధికారి ఆర్. శ్రీలక్ష్మి గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా అధికారులు మిరప పంటలో నల్లి, తామర పురుగులు, వైరస్ వ్యాధుల నియంత్రణ చర్యలు చేపట్టాల్సిన విధానంపై రైతులకు వివరించారు.సమగ్ర సస్యరక్షణచర్యలను పాటించడం ద్వారా ఉత్పత్తి నష్టాన్ని తగ్గించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షులు ఎం.వీరారెడ్డి, గ్రామ ఉద్యాన సహాయకులు, సొలస గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఫాసల్ బీమా యోజన ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**పెదకాకాని మేజర్ న్యూస్:** దేవరాయబోట్లపాలెం గ్రామము పెదకాకాని మండలంలో ప్రధాన మంత్రి ఫాసల్ భీమా యోజన వరి పంటకోత ప్రయోగ ం గ్రామానికి చెందిన రైతు గళ్ళ సుమతీ పొలం నందు బుధవారం నిర్వ హించటం జరిగినది . ఈ కార్యక్రమానికి సూపర్ విజన్ ఆధికారి సంయుక్త వ్యవసాయ సంచా లకు లు, గుంటూరు ఎం పద్మావతి హాజరు అవటం జరిగింది. ఈ పంట కోత ప్రయోగంలో 5– 5 మీటర్ విస్తరణ0లో నిర్వహించటం జరిగి ంది. అను కోని విపతులు వచ్చినపుడు ప్రధాన మంత్రి ఫాసల్ భీమా యోజన పం టకోత ప్రయోగ%శీ% ద్వారా రైతులకు మేలు జరుగుతుంది అని తెలియ చేసినారు . ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే రమణ కుమార్ స్టాటిస్టికల్ ఆఫీసర్ వేణుగోపాల్ , వ్యవసాయ విస్తీర్ణ అధికారి వెంకట శివరావు గ్రామ వ్యవసాయ సహాయకురాలు రైతులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులకు పోలీసు నోటీసులు ఇవ్వడం దారుణం



**పొన్నూరు, మేజర్ న్యూస్ :** మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని గురువారం అరెస్టు చేయనున్న నేపథ్యంలో, వైసీపీ పార్టీ చేపట్టనున్న ఆందోళన కార్యక్రమంలో పాల్గొనకుండా పొన్నూరు అర్బన్ సీఐ యల్. వీరా నాయక్, పొన్నూరు మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు చింతలపూడి మురలీకృష్ణకు ముందస్తుగా నోటీసులు జారీ చేశారు. ప్రజాస్వామ్యంలో అణిచివేత రాజ్యాంగ విరుద్ధమని, బెదిరింపులకు భయపడేది లేదని మండల వైసీపీ అధ్యక్షుడు మురలీకృష్ణ అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను రాష్ట్ర ప్రజలు గుర్తుపెట్టుకుంటారని అన్నారు.

## తెనాలిలో విద్యుత్ శాఖ విజిలెన్స్ తనిఖీలు

**తెనాలి, మేజర్ న్యూస్ :** విద్యుత్ శాఖ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అక్కల సత్యనారాయణ ఆధ్వర్యంలో విజిలెన్స్ అధికారులు గురువారం తెనాలిలో తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని డీ 3 సెక్షన్ పరిధిలో అధికారులు 45 బృందాలుగా ఏర్పడి అనధికార అదనపు లోడ్, విద్యుత్ దొంగతనం కేసులు, మాల్ప్రాక్టీస్ కేసులు, మల్టీపుల్ సర్వీసులను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో అనధికార అదనపు లోడ్ 61 కేసులు నమోదు చేసి రూ. 4 లక్షలు అపరాధం రుసుం విధించారు. మాల్ప్రాక్టీస్ క్రింద మూడు కేసులు నమోదు చేసి రూ. 62 వేలు అపరాధ రుసుం విధించినట్లు ఈఈ సత్యనారాయణ తెలిపారు. ఈ దాడుల్లో ఆపరేషన్ విభాగ డిఈఈలు బోరుగడ్డ అశోక్ కుమార్, మల్లిఖార్జున ప్రసాద్, కె రవి కుమార్, ఎస్ శ్రీనివాసరావు, ఏఈ సుధీర్, పలువురు ఏఈ లు సిబ్బంది పాల్గొన్నారు.

## హోటళ్ల పై పౌర సరఫరాల శాఖ అధికారుల దాడుల



33 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు సీజ్ –ఏడు 6ఏ కేసులు నమోదు

**మంగళగిరి, మేజర్ న్యూస్:** పౌర సరఫరాల శాఖ అధికారులు హొటల్స్ పై దాడులు నిర్వహించారు. గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్, పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మంగళగిరి పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం పలు హొటల్స్ పై ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా డొమెస్టిక్ సిలిండర్లను వినియోగిస్తున్నట్లు తేలింది. దీంతో మంగళగిరి పట్టణంలోని రుచి ఫ్యామిలీ దాబా రెస్టారెంట్, గాలిగోపురం వద్ద గల తిరుమల భవాని టిఫిన్ సెంటర్, జస్ట్ ఈట్ తదితర హొటల్స్ పై తనిఖీలు నిర్వహించారు. డొమెస్టిక్ సిలిండర్లను వినియోగిస్తున్న ఆయా హొటల్స్ ప్రతినిధులపై ఏడు 6 ఏ కేసులు నమోదు చేయటం తో పాటు 33 సిలిండర్లను సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించి డొమెస్టిక్ సిలిండర్లను వినియోగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసిల్దార్ వెంకట్రావు, గుంటూరు సి ఎస్ డి టి బేగ్, స్థానిక వీఆర్వోలు పాల్గొన్నారు.

## కిల్కారి సేవలు సరైన సమయం లో సరైన సమాచారం



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట బాబాపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో కిల్కారి సేవలు గురించి ఆశలు మరియు ఏఎన్ఎం ల కు జిల్లా ఆశ అధికారి సురేష్ మరియు ప్రోగ్రాం ఆఫీసర్ రాజు గురువారం ట్రైనింగ్ ఇచ్చారు. కేంద్రం ప్రభుత్వం మాత శిశు మరణాలు తగ్గించడా నికి ఈ కిల్కారి సేవలు ప్రవేశ పెట్టారు. గర్భిణీ 4 నెల నుంచి పుట్టిన బిడ్డ సంవత్సరం వరకు నెలకు ఒక సారి వాయిస్ కాల్స్ ద్వారా సమాచారం ఇస్తుంది. కిల్కారి కాల్ వచ్చే నెంబర్ 911600403660 ని గర్భిణీలు, బాలింతలు మొబైల్ సేవ్ చేసుకోవాలి అపుడు కాల్ వచ్చినప్పుడు వినగలుగుతారు. మరల వినాలి అనుకుంటే 14423 లేక 1800532 1255 టోల్ ఫ్రీ నెంబర్ కీ చేసి వినవచ్చు. ఈ కిల్కారి కాల్ లో గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హై రిస్క్ గురించి, టీకాలు గురించి, కుటుంబ నియం త్రణ పద్ధతులు ఈ విధంగా తల్లీ బిడ్డల యొక్క ప్రాముఖ్యమైన ఆరోగ్య సలహాలు సూచనలు ఇస్తారు.ఈ విధంగా (రైట్ టైం రైట్ ఇన్ఫర్మేషన్) విని సేవలు పోదుకొని పాటించటం ద్వారా తల్లీ బిడ్డలు ఆరోగ్యం గ ఉంటారు. ఈ కార్యక్రమం లో ఏఎన్ఎం లు మరియు ఆశలు పాల్గొన్నారు.

## డ్రోన్ కనుసందన లో పొన్నూరు పట్టణం



**పొన్నూరు, మేజర్ న్యూస్ :** పొన్నూరు పట్టణంలో అర్బన్ సీఐ యల్.వీరా నాయక్ ఆధ్వర్యంలో డ్రోన్ ల నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అర్బన్ సిఐ యల్. వీరా నాయక్ తెలిపారు. పట్టణంలో పేకాట, కోడిపందాలు, మట్కా, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం చట్ట విరుద్ధ కార్యకలాపాలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.

## హ్యూమన్ రైట్స్ డే విశిష్టతపై అందరికీ అవగాహనుండాలి



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** హ్యూమన్ రైట్స్ డే సందర్భంగా సెకండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి, సెషన్స్ జడ్జి గా ఉన్నటువంటి వై.నాగరాజ, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జిగా ఉన్నటువంటి ఎస్ కె జియాయుద్దీన్, ఇల్లా మధుబాబు డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అండ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, సీనియర్ న్యాయవాది కాళిదాసు సీనియర్ న్యాయవాది శశిపూజితాలు పాల్గొని హ్యూమన్ రైట్స్ డే విశిష్టత, ఫండమెంటల్ రైట్స్ గురించి వివరించారు. ఈసందర్భంగా ఏసి లా కళాశాల ప్రిన్సిపల్ ఎ.గురవయ్య, వైస్ ప్రిన్సిపల్ జి. కిరణ్ ఆధ్వర్యంగా ఏసి లా కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థి, విద్యార్థినులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సదరు కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

## ఎన్విరాన్మెంట్ సీక్రెటరీస్ సమస్యలపై ప్రజెంటేషన్



**పాతగుంటూరు మేజర్ న్యూస్ :** ఈరోజు రాయపూడి అమరావతి నందు కమీషనర్, డైరెక్టర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ నందు గౌరవ అడిషనల్ డైరెక్టర్ రవీంద్ర బాబు ను ఆంధ్రప్రదేశ్ శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సీక్రెటరీస్ అసోసియేషన్ 166/2020 రాష్ట్ర కమిటీ బృందం కలిసి ఎన్విరాన్మెంట్ సీక్రెటరీస్ సీనియారిటీ లిస్ట్ తయారీ విధానం, ఇతర డిపార్ట్మెంట్ లలోకి ప్రమోషన్ ఛానెల్ ఏర్పాటు, ప్రస్తుత ఎన్విరాన్మెంట్ సీక్రెటరీస్ సమస్యలు గురుంచి తెలియజేసి రిప్రెసెంటేషన్ ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రెసిడెంట్ రాజ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బుల్లియ్య, ట్రెజరర్ దుర్గారావు, వైస్ ప్రెసిడెంట్ సాంబశివరావు, ఇతర పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యం

**- ప్రాజెక్టు డైరెక్టర్ ఝాన్సీ రాణి**




**ముప్పాళ్ల, మేజర్ న్యూస్ :** గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు ఉండే పొదుపు మహిళలు వ్యక్తిగతంగా కానీ, సామూహికంగా కానీ ఆర్థికంగా ఎదిగే దానికి వారి కలలను, లక్ష్యాలు గమ్యాలను చేరుకునేందుకు ప్రభుత్వం చేయూతనిస్తుందని డిఆర్డిఏ టిడిపి ఝాన్సీ రాణి అన్నారు.. మండల సమాఖ్య కార్యాలయంలో జరిగిన విజన్ మాడ్యూల్ మండల సమాఖ్య కమిటీ సభ్యులు, వి ఓ ఏ ల శిక్షణా కార్యక్రమంలో పి డీ ఝాన్సీ రాణి మాట్లాడుతూ ముఖ్యంగా 8 లక్ష్యాలను నిర్దేశించామని. వాటి గురించి సభ్యులకు తెలియజేశామన్నారు. లక్ష్యాల సాధనకు నాలుగు రోజులు శిక్షణా తరగతులు ఉపయోగపడతాయాన్నారు. మీరు, మీ గ్రామాలు అన్నీ కూడా ఆదర్శంగా ఉండాలంటే మనం ఏమి చేయాలో ఇక్కడ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. దీనికి సంబంధించి విద్య, మౌళిక సదుపాయాలు, వ్యవసాయం - పారిశుద్ధ్యం, ఆరోగ్యం, శారీరక మానసిక ఆరోగ్యం అభివృద్ధి, ఉపాధి, జీవనోపాధి కార్యక్రమాలు పెంపొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముందుగా వెలుగు కార్యాలయం నుండి ప్రధాన వీధుల్లో జెండర్ ర్యాలీని నిర్వహించారు. ఈ సమావేశంలో జెండర్ డి పి ఎం మల్లీశ్వరి ఏ పి ఎం బాల స్వామి,ఎల్ సి నాగూర్, సి సి లు నాగరాజు, మూర్తి, నాగరాజ కుమారి, అకౌంటెంట్ భాను, వి ఓ ఏ లు, సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఈనెల 13న జాతీయ లోక్ అదాలత్



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా ఈనెల 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు మండల న్యాయ సేవాధికార సంస్థ, పిడుగురాళ్ల వారి ఆధ్వర్యంలో స్థానిక సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లుగా మండల న్యాయ సేవాధికార సంస్థ పర్సన్ కం సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ టి ప్రవళిక కోర్టు ఆవరణలో నిర్వహించిన సమావేశంలో తెలిపారు. న్యాయవ్యవస్థ అందరికీ చేరేలా, వేగవంతమైన న్యాయం అందేలా, దేశవ్యాప్తంగా లోక్ అదాలత్ లు నిర్వహిస్తున్నామన్నారు. ఈ లోక్ అదాలత్ రోజున రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, కుటుంబ వివాదాలు, చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాద పరిహార దావాలు, బ్యాంకు కేసులు, విద్యుత్, ఇతర ప్రీ లిటిగేషన్ కేసులు తదితర వివాదాలను తక్కువ సమయంలో తక్కువ వ్యయంతో పరిష్కరించుకోవచ్చునని సూచించారు. కేసులు ఉన్న ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, పరస్పర రాజీ పడదగ్గ తమ సమస్యలను ముగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్మన్ ఆదేశానుసారం పల్నాడు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. జిల్లాలోనే అన్ని కోర్టుల్లో ఒకేసారి లోక్ అదాలత్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.

## పొందుగల చెక్ పోస్ట్ వద్ద గ్రానైట్ లారీలు నిలిపివేత



పొందుగల వద్ద నిలిచిపోయిన గ్రానైట్ లారీలు

**దాచేపల్లి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం లోని పొందుగల అంతరాష్ట్ర పోలీసు చెక్ పోస్ట్ వద్ద గురువారం తెల్లవారుజామున గ్రానైట్ లారీలను అధికారులు నిలిపివేశారు. బాపట్ల జిల్లా మార్టూరు నుండి హైదరాబాద్ కు వెళుతున్న 9 గ్రానైట్ లారీలను నిలిపివేసినట్లు తెలిసింది.ఎక్కువ పరిమాణం లోడ్ కు తక్కువ పరిమాణంలో జిఎస్టీ బిల్లులతో అక్రమం గా రవాణా చేస్తున్నారనే అనుమానం తో జిఎస్టీ అధికారుల విజ్ఞప్తి మేరకు స్థానిక పోలీసులు లారీలను నిలిపివేసినట్లు తెలిసింది.ఈ మేరకు నిలిపివేసిన లారీల్లో ఉన్న గ్రానైట్ రాళ్ళను మైనింగ్ అధికారులు కొలతలు వేసినట్లు తెలిసింది.లారీల్లో ఉన్న సరుకు కు బిల్లుల్లో ఉన్న వ్యత్యాసాన్ని నిర్ధారించి ఎక్కువగా ఉన్న వాటికి పరిమాణాన్ని బట్టి అపరాధ రుసుం విధించేందుకు కార్యాచరణ చేస్తున్నట్లు తెలిసింది.ఈ విషయమై దాచేపల్లి మైనింగ్ ఏడి ప్రకాష్ కుమార్ ను వివరణ కోరగా ఆయన స్పందించలేదు.

## రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

**తెనాలి మేజర్ న్యూస్ :** రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసుల కథణం మేరకు సుమారు 60 ఏళ్ల వ్యక్తి తెనాలి - విజయవాడ రైలు మార్గంలోని చిలువూరు స్టేషన్ సమీపంలో మూడో లైను పై రైలు ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న తెనాలి జీఆర్పీ పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని తెనాలి వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని, ఆచూకీ తెలిసిన వారు 9849234990 నంబరులో సంప్రదించాలని ఇన్చార్జి ఎస్ఐ పి రమేష్బాబు కోరారు.

## డిఈఓగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ షేక్ సలీం భాష



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా డాక్టర్ షేక్ సలీం బాషా గురువారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు డీఈవోగా డాక్టర్ షేక్ సలీం భాష ఇప్పటివరకు విధులు నిర్వర్తించారు. ముందస్తుగా జిల్లా కలెక్టర్ ఏ అమీమ్ అన్సారియా ను కలెక్టర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇప్పటివరకు గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న సి.వి రేణుకను ప్రకాశం జిల్లాకు బదిలీపై వెళ్లారు.

## జి జి హెచ్ లో రివ్యూ నిర్వహించిన సూపరింటెండెంట్



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సమగ్ర వైద్యశాల, గుంటూరులో డెత్ ఆడిట్ రివ్యూ మీటింగ్ను సూపరింటెండెంట్ డా. ఎస్.ఎస్.వి. రమణ, జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్స్, న్యూరాలజీ మరియు ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగాల వైద్యులతో బుధవారం నిర్వహించారు. ఈ ఆడిట్లో గత రెండు నెలలుగా నమోదైన మరణాలపై సమీక్ష చేపట్టారు. ముఖ్యంగా తురకపాలెం మెలియోఇసిస్ మరియు ఇటీవల కొత్తగా వెలువడుతున్న స్క్రబ్ టైఫస్ వంటి వ్యాధులకు సంబంధించిన కేసులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు అన్ని విభాగాధిపతులతో రివ్యూ మీటింగ్ నిర్వహించాలని నిర్ణయించారు. కొత్తగా స్క్రబ్ టైఫస్ వంటి వ్యాధులు నమోదు అయినప్పుడు తప్పనిసరిగా తెలియజేయాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే, ఎట్టి పరిస్థితుల్లోనూ 24 గంటలలోపు డెత్ కేసులకు సంబంధించిన కేస్ షీట్లు మెడికల్ రికార్డ్స్ విభాగానికి అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డా. ఉషారాణి, పీడియాట్రిక్స్ విభాగాధిపతి డా. దేవకుమార్, న్యూరాలజీ విభాగం నుండి డా. బిందు నర్మదా, ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగం నుండి డా. రాధిక రాణి, సంబంధిత విభాగ వైద్యులు, సివిల్ సర్జన్ ఆర్ఎంఓ, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-1, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## నడింపాలెం ఆసుపత్రి పనులపై కేంద్ర మంత్రితో భేటీ ఐన పెమ్మసాని



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** కేంద్ర ఆరోగ్య, ఆయుష్ సహాయ మంత్రి ప్రతాపరావు జాదవ్తో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ బుధవారం చర్చలు జరిపారు. గుంటూరు జిల్లా నడింపాలెంలో 100 పడకల ఆసుపత్రి, సెంట్రల్ యోగా, నేచురోపతి ఇన్స్టిట్యూట్ పనులను వేగవంతం చేయాలని కోరారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఏపీ ప్రజలకు ఆధునిక ఆరోగ్య సేవలు అందుతాయని వివరించారు. మంత్రి సహకారానికి ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు.

# పత్తి రైతులను కేంద్రం ఆదుకోవాలి



**లోక్ సభలో పత్తి రైతుల సమస్యలను ప్రస్తావించిన టీడీపీ ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు**

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఇటీవల సంభవించిన మొంథా తుఫాన్ వల్ల పత్తి పంట తీవ్రంగా దెబ్బతిన్నదని, సంక్షోభంలో ఉన్న పత్తి రైతులను కేంద్రం ఆదుకోవాలని టిడిపి ఫ్లోర్ లీడర్ నరసరావుపేట ఎంపీ లావు క్రిష్ణ దేవరాయలు గురువారం లోక్ సభలో ప్రస్తావించారు. ఈ తుఫాన్ వల్ల సుమారు లక్ష 8వేల ఎకరాల పంట పూర్తిగా దెబ్బతిందని, 1.25లక్షల మెట్రిక్ టన్నుల పత్తి పంట రంగు మారటం కానీ, పాడవ్వటం జరిగిందని అన్నా రు. ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు, గుంటూరు కృష్ణా, బాపట్ల జిల్లాల్లో ఎక్కువగా పంట దెబ్బ తిందన్నారు. ఈ ఏడాది సీసీఐ (కాటన్ కార్పొ రేషన్ ఆఫ్ ఇండియా) తీసుకొచ్చిన స్లాట్ సిస్టమ్ వల్ల రైతులు పత్తిని అమ్ముకునేందుకు మరీ ఇబ్బంది పడుతున్నారని, ఈ స్లాట్ లని మరింత పెంచాలని కోరారు. పల్నాడులోని పిడుగురాళ్ల, నడికుడి, నరసరావుపేటలో ఉన్న 4 జిన్నింగ్ మిల్స్ లో 5450 క్వింటాల్ల ప్రత్తి ప్రాసెస్ చేయగల సామర్థ్యం ఉండి కూడా కేవలం 3550 క్వింటాల్లను ఈ స్లాట్ సిస్టమ్ వల్ల ప్రాసెస్ చేస్తున్నాయని కేంద్రం చొరవ చూపి సమస్యను పరిష్కారం చేసి, రైతులు తమ పత్తిని అమ్ముకో వడానికి వీలుగా సీసీఐ అన్ని జిన్నింగ్ మిల్లుల్లో స్లాట్లను పొడిగించాలన్నారు. అలాగే వర్షం వల్ల రంగు మారిన, తేమ ఉన్న పంటను రేటు తక్కువ అయినా కొనుగోలు చేయాలని కోరారు. సీసీఐ పత్తి తేమ విషయంలో విధించిన నిబంధనలను 18 శాతానికి సడలించాలని కోరారు.

# ప్రజా సమస్య లే కూటమి ప్రభుత్వం లక్ష్యం - ఎమ్మెల్యే దూళిపాల. నరేంద్ర కుమార్



**పొన్నూరు, మేజర్ న్యూస్ :** ప్రజల వద్దకే పాలన తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిచేందుకే ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తునట్లు పొన్నూరు నియోజకవర్గ శాసన సభ్యులు సంఘం డైరీ చైర్మన్ దూళిపాలా. నరేంద్ర కుమార్ అన్నారు. స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. పట్టణ, మండలం నుండి ప్రజల ద్వారా వచ్చిన 18 అర్జీలను పరిశీలించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ మహమ్మద్. జియావుల్ హక్, ఎంపీడీవో సిహెచ్. చంద్రశేఖర రావు , పొన్నూరు మండల, పట్టణ కూటమి పార్టీల నాయకులు,క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇంచార్జిలు,బూత్ కన్వీనర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు , తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నరు.

# పథకం ప్రకారమే పిన్నెల్లి సోదరులని కేసులో ఇరికించారు. : శ్యామల



**మాచర్ల, మేజర్ న్యూస్:** గుండ్లపాడు జంట హత్య కేసులో పిన్నెల్లి సోదరులను పథకం ప్రకారమే ఇరికించారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామలా రెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపించారు. గురువారం మాచర్లలోని పార్టీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. పోలీసులు అడిగిన ప్రతి ప్రశ్నకూ పిన్నెల్లి సోదరులు స్పష్టమైన సమాధానాలు ఇచ్చారని, విచారణలో ఏ దశలోనూ వారు తప్పించుకునే ప్రయత్నం చేయలేదని శ్యామల స్పష్టం చేశారు. "పోలీసులకు ఇచ్చిన సమాధాన పత్రాన్ని కోర్టులో ఎవరు సమర్పించారు? అది ఎలా బయటకు వచ్చింది? అనే పేరుతో బెయిల్ రద్దు చేయడం దేశ చట్టాలకు పూర్తిగా విరుద్ధం" అని ఆమె ప్రశ్నించారు. ఇది ముందస్తుగా సిద్ధం చేసిన స్క్రిప్ట్ ప్రకారం జరుగుతోందని, పిన్నెల్లి కుటుంబాన్ని రాజకీయంగా బలహీనపరిచే కుట్రలో భాగంగానే ఈ చర్యలు కనిపిస్తున్నాయని శ్యామల విమర్శించారు. న్యాయవ్యవస్థను కూడా ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించిన శ్యామల, పిన్నెల్లి సోదరులకు న్యాయం జరిగే వరకు పార్టీ ఉద్యమాన్ని కొనసాగిస్తుందని తెలిపారు. ఆమె వ్యాఖ్యలు జిల్లా రాజకీయాల్లో మరోసారి వేడి చర్చలకు దారితీశాయి.

# మాచవరం ఎంపీపీ అంజమ్మ (టిడిపి) కైవసం

## టిడిపి 6, వైసీపీ 4, నోటాకు 1



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలం పరిషత్ అధ్యక్షురాలుగా పిల్లుట్ల 1 ఎంపీటీసీ కొక్కెర అంజమ్మ (టిడిపి) ఎన్నికలు ఎంపీపీ పదవును కైవసం చేసుకుంది. ఎన్నికల అధికారి బి శ్రీకృష్ణదేవరాయలు ఆధ్వర్యంలో జరిగిన ఎంపీపీ ఎన్నిక లో మాచవరం మండలం మొత్తం 15 మంది ఎంపీటీసీలు గాను ఒకరు ఎంపీపీ మృతి చెందగా 14 మంది ఉన్నారు. గురువారం ఎంపీపీ ఎన్నికల్లో 11 మంది ఎంపీటీసీల సభ్యులు హాజరు కాగా, టిడిపి ఎంపీపీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన కొక్కెర అంజమ్మకు ఆరుగురు మద్దతు పలికారు. వైసీపీ తరఫున ముంగి మంగమ్మకు నలుగురు మద్దతు పలికారు. ఒక ఎంపీటీసీ ఎవరికి ఓటు వేయలేదు. ముగ్గురు ఎంపీటీసీలు ఎన్నికలకు రాలేదు. రెండు ఓట్ల తేడాతో అంజమ్మ ఎంపీపీ పదవిని కైవసం చేసుకుంది. ....హైకోర్టును ఆశ్రయించిన వైసీపీ శ్రేణులు.... మాచవరం మండల పరిషత్ అధ్యక్ష ఎన్నిక గురువారం నేపథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ సభ్యులకు హైకోర్టు రక్షణ కల్పించాలని గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టు ఎంపీపీ ఎన్నికకు హాజరవుతున్న వైసీపీ ఎంపీటీసీలకు రక్షణ కల్పిస్తూ వైసీపీ ఎంపీటీసీలకు హైకోర్టు పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసింది. పోలీస్ బందోబస్తు మధ్య అయిదుగురు ఎంపీటీసీలు ఎంపీపీ ఎన్నికకు హాజరయ్యారు. రెండు ఓట్ల తేడాతో అంజమ్మ ఎంపీపీ పదవిని కైవసం చేసుకుంది. మాచవరం ఎంపీపీ పదవి వైసిపి కైవసం అవుతుంది అని వైసిపి శ్రేణులు అనుకున్నారు.వైసిపి11 మంది ఎంపీటీసీలు వుండగా 5 గురు మాత్రమే ఎంపీపీ ఎన్నికకు హాజరయ్యారు.వైసిపి 2 ఎంపీటీసీ టిడిపి ఎంపీపీ అభ్యర్థికి మద్దతు పలికారు. ముగ్గురు ఎంపీటీసీలు ఎంపీపీ ఎన్నికకు హాజరు కాలేదు. ఒక ఎంపీటీసీ ఎవరికీ మద్దతు తెలపలేదు.6 గురు ఎంపీటీసీలు ఎంపీపీ టిడిపి అభ్యర్థి కొక్కెర అంజమ్మ కు మద్దతు పలికారు. మాచవరం ఎంపీపీగా కొక్కెర అంజమ్మ కైవసం చేసుకుంది. ఎంపీపీగా ఎన్నికైన కొక్కెర అంజమ్మ చే ఎంపీపీ ప్రమాణ స్వీకారం చేయించారు.ఎంపీపీ ఎన్నిక లో పరిశీలకులుగా పల్నాడు జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ క్రిస్టఫర్ ప్రియా వ్యవహరించారు. పల్నాడు జిల్లా అడిషనల్ ఎస్పీ లక్ష్మీకాంతం పర్యవేక్షణలో భారీ బందోబస్తు మధ్య ప్రశాంత వాతావరణంలో ఎంపీపీ ఎన్నిక జరిగిందనీ ఎన్నికల అధికారి శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. ఈ ఎన్నికలో దాచేపల్లి సీఐ భాస్కరరావు, పిడుగురాళ్ల సీఐ వెంకటరావు, మాచవరం ఇన్చార్జి ఎస్ఐ మోహన్, పోలీస్ సిబ్బంది ఎంపీడీవో విష్ణు చిరంజీవి, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల అభివృద్ధికి కూటమి ప్రభుత్వ ప్రాధాన్యం



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల కోసం ప్రభుత్వం చేపడుతున్న ప్రోత్సాహక కార్యక్రమాలను వివరిస్తూ మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సోషల్ మీడియా వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం కాలంలో మాజీ సీఎం జగన్ రూ.600 కోట్లు బకాయి పెట్టి వెళ్లిపోయారని, నేటి కూటమి ప్రభుత్వం వాటిని తీర్చుతూ, అదనంగా ఏడాది కాలంలో రూ.207.70 కోట్లు విడుదల చేయడం ద్వారా నిజమైన ప్రోత్సాహాన్ని అందిస్తున్నట్టుగా తెలిపారు. ఎప్పుడైనా ఎస్సీ, ఎస్టీ వర్గాల ఆర్థిక, పారిశ్రామిక పురోగతిని నిజంగా కోరుకునేది చంద్రబాబు నాయుడు నాయకత్వంగల ప్రభుత్వమేనని ఎమ్మెల్యే జూలకంటి అన్నారు. సామాజిక సమానత్వం, ఆర్థిక అవకాశాల విస్తరణ వంటి అంశాలకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు మరింత మద్దతు, పథకాల అమలు, కొత్త అవకాశాల సృష్టి కోసం కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందని ఎమ్మెల్యే జూలకంటి స్పష్టం చేశారు.

# కోఆప్షన్ సభ్యులుగా నాగుల్ మీరా ఏకగ్రీవ ఎన్నిక



**స్థానిక ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ను కలిసిన కోఆప్షన్ సభ్యులు నాగుల్ మీరా**

**రాజుపాలెం మేజర్ న్యూస్ :**మండలంలోని మొక్క పాడు గ్రామానికి చెందిన కో ఆప్షన్ సభ్యులు ఇటీవల మృతి చెందడంతో కాళీ ఏర్పడడంతో కోఆప్షన్ సభ్యులు ఎన్నిక నిర్వహించుటకు నోటిఫికేషన్ ఇవ్వగా, గురువారం ఉదయం తొమ్మిది గంటలకు ఒక్క నామినేషన్ మాత్రమే రావడంతో, స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో వి శ్రీనివాస్ రావు నాగుల్ మీరా షేక్ గుల్లపల్లి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ధ్రువపత్రం అందజేశారు. గతంలో వైసిపి ఎంపీటీసీలు 9 మంది, టిడిపి 1, ఇండిపెండెంట్ 2 ఉండగా ఎంపీపీ వైసిపి సభ్యులు కైవసం చేసుకున్నారు, ఇప్పుడు కూటమి ప్రభుత్వం రావడంతో కో ఆప్షన్ సభ్యులు గా కూటమి బలపరిచిన అభ్యర్థి షేక్ నాగుల్ మీరా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం మండలంలో ఆసక్తికరంగా మారింది. వైసీపీ సభ్యులు కొంతమంది టిడిపిలోకి జంప్ కావడంతో, తొందర్లో ఎంపీపీ స్థానం కూడా కూటమి నాయకులు కైవసం చేసుకోబోతున్నట్లు సమాచారం. తదనంతరం నాగుల్ మీరా మరియు కూటమి నాయకులు కార్యకర్తలు స్థానిక ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ను మర్యాదపూర్వకంగా కలవగా నాగుల్ మేరాకు దృశ్యాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మండలంలో 90 శాతం రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ. డిటి స్రవంతి



**మాచవరం , మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని అన్ని గ్రామాల్లో ఆగస్టు నుండి రేషన్ స్మార్ట్ కార్డులు 90% పంపిణీ పూర్తయిందని సివిల్ సప్లై డిటి డిప్యూటీ తాసిల్దార్ కీర్తి సుధా స్రవంతి తెలిపారు. ఆయా రేషన్ డీలర్లు గ్రామాల్లోని వృద్ధులకు వికలాంగులకు నేరుగా ఇంటికి వద్దకు వెళ్లి ఈ స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారని గ్రామాల్లో అందుబాటులో లేని వారి కార్డులే మిగిలిపోయాయని వీరు కూడా త్వరితగతిన తీసుకోవాలని డిటి సూచించారు. లేకుంటే సచివాలయం ద్వారా 200 రూపాయలు చెల్లించి లబ్ధిదారులు ఈ స్మార్ట్ కార్డు పొందవచ్చు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 30వ తేదీ వరకే స్మార్ట్ కార్డులు తీసుకోవాలని సూచించింది అన్నారు.... ఈ స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకొని వారు ఈనెల 15వ తేదీ లోపు తీసుకోవాలని ఆమె అన్నారు.

# కళ్యాణ మండపం నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం. అధ్యక్షుడు నరసింహారావు



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం లో నూతనంగా నిర్మాణం చేపడుతున్న వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపానికి మాచవరం మాజీ వైస్ ఎంపీపీ చిట్టిప్రోలు సాంబశివరావు జ్ఞాపకార్థం లక్ష రూపాయల విరాళాన్ని కళ్యాణ మండపం అధ్యక్షులు చిట్టిపోలు నరసింహారావుకు అందజేశారు. దాతల సహాయంతో చిట్టిప్రోలు అన్నపూర్ణమ్మ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నయని అధ్యక్షుడు నరసింహారావు అన్నారు ఈ సందర్భంగా సాంబశివరావు సోదరులు చిట్టిపోలు హనుమంతరావు దంపతులకు శాలువాతో ఆర్యవైశ్యులు ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో సూర్య నాగేశ్వరరావు ఊటుకూరి కొత్త రాజేశ్వరరావు శ్రీనివాసరావు గుండా వెంకటేశ్వర్లు సూర్య ఆదినారాయణ తెల్లాకుల వెంకటరామయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ప్రభుత్వ సేవలు పారదర్శకంగా ప్రజలకు అందాలి



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రతి ప్రభుత్వ సేవలు పారదర్శకంగా ప్రజలకు అందాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్నారు. గురువారం పెన్షన్లు, రేషన్ పంపిణీ, రిజిస్ట్రేషన్,, ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు, ఆర్టీసీ, ధాన్యం సేకరణ, రైతులకు సేవలు, తదితర ప్రభుత్వ సేవలలో ప్రజల సంతృప్తి స్థాయి అంశాలపై జిల్లా కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ విజయానంద్ మాట్లాడుతూ పెన్షన్లు, రేషన్ పంపిణీ, రిజిస్ట్రేషన్, ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్య సేవలు వంటి ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రతీ సేవలలోనూ ప్రజల సంతృప్తి స్థాయి పెంచేలా అధికారులు పనిచేయాలని, లబ్ధిదారుల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా ఉండాలన్నారు. పెన్షన్లను లబ్ధిదారులకు ఇంటివద్దే అందించాలని, అవినీతికి తావులేకుండా




ఉండాలన్నారు. ఆన్లైన్ రిజిస్ట్రేషన్ సేవలు గురించి ప్రజలలో అవగాహన కలిగించి, దళారీ వ్యవస్థ లేకుండా రిజిస్ట్రేషన్ సేవలుండేలా కలెక్టర్లు పర్యవేక్షించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ప్రజల సంతృప్తి మేరకు సేవలు అందే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ఆర్.టి.సి బస్ స్టేషన్ లలో పరిశుభ్రత మరింత మెరుగు పడేవిధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రయాణికులకు మంచి సౌకర్యాలు అందుటకు ప్రయత్నిస్తామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ అశు తోష్ శ్రీవాస్తవ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎల్ పి జి, రేషన్ డీలర్ల పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో అశుతోష్ శ్రీ వాస్తవ, కలెక్టర్ గుంటూరు వారు జిల్లాలోని అందరు ఎల్ పీజీ డిస్ట్రిబ్యూటర్లతోనూ, ఆయిల్ కంపెనీ ప్రతినిధులతోనూ, రేషన్ షాపు డీలర్ల ప్రతినిధులతోనూ సమావేశం నిర్వహించినారు. ముందుగా ఎల్ పీజీ డిస్ట్రిబ్యూటర్ తో మాట్లాడుతూ ప్రభుత్వం వారు ప్రతినెల విధిగా నిర్వహించుచున్న ఐవి ఆర్ ఎస్ సర్వే గురించి మాట్లాడుతూ గుంటూరు జిల్లా రాష్ట్రంలో 6వ స్థానంలో ఉన్నారని తెలిపి, పేలవమైన పనితీరు కనపరిచిన పది మంది డిక్షబూటర్స్ ని కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఇకముందు పనితీరు మెరుగుపరుచుకొనినచో తీవ్రమైన చర్యలు తీసుకొనబడతాయని హెచ్చరించినారు. వారి ఏజెన్సీలో పనిచేసే డెలివరీ బాయ్స్ ప్రవర్తన సరిగా ఉండాలని, నిర్దేశించిన ధర కంటే అధికంగా వినియోగదారులు వద్ద వసూలు చేయరాదని చెప్పారు. తదుపరి ఉజ్వల 3.0 గురించి ప్రస్తావిస్తూ జిల్లాలో ఇంకా ఎక్కడైనా అర్హులైన పేదవారికి కేంద్ర ప్రభుత్వము మంజూరు చేసిన ప్రధానమంత్రి ఉజ్వల పథకం ద్వారా ఎల్ పీజీ కనెక్షనును పంపిణి చేయవలసిందిగా



కోరియున్నారు. ఇట్టి ప్రక్రియలో తహసిల్దార్ల సహకారము కావాలని డిస్ట్రిబ్యూటర్లు అడిగిన పిమ్మట, సదరు విషయమునకు సంబదించి, కలెక్టర్ కార్యాలయం నుండి అందరు తహసిల్దార్ కు ఉత్తర్వులు ఇవ్వడం జరిగినది అని తెలిపియున్నారు. తదుపరి రేషన్ షాపు డీలర్లు ప్రతినిధులతో సమావేశమై డిసెంబర్ నెలలో ఐ వి ఆర్ ఎస్ సర్వేలో వచ్చిన ఫలితాలను వారికి వివరించినారు. గతంలో కంటే ఈ నెలలో కొద్దిగా పనితీరు మెరుగుపడినట్లు ఉన్నా. ఇంకా కొంతమంది డీలర్లు నిర్లక్ష్య ధోరణిలో ఉన్నట్లు తమ దృష్టికి వచ్చినది అని తెలిపినారు. ఈ నెలలో 81 శాతం సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపినారు. ఈ నెలలో కమిషనర్, పౌరసరఫరాల కార్యాలయం నుండి పంపిన పదిమంది పేలవ పనితీరు కనపర్చిన రేషన్ డీలర్ల పై విచారణ జరిపిస్తామని తెలిపినారు. తదుపరి ఎల్ పిజి డిస్ట్రిబ్యూటర్లు, రేషన్ డీలర్లు వారి పనితీరుని మెరుగుపరుచుకుంటామని జాయింట్ కలెక్టర్ వారికీ తెలిపియున్నారు. ఈ సమావేశమునకు జిల్లా పౌరసరఫర అధికారి కోమలి పద్మ, సహాయ పౌరసరఫర అధికారి, గుంటూరు,జిల్లా లోని అందరు పౌర సరఫరాల ఉప తహశీల్దార్లు హాజరైనారు.

# రూ.1.58 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం వైద్య రంగానికి అగ్ర తాంబూలమిస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో రూ. 1.58 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. గుంటూర తూర్పు నియోజకవర్గానికి చెందిన మేకా శాంతకుమారి, తమన్నా సుజాత, గుంటి సంధ్యారాణి అనారోగ్యానికి గురై ప్రభుత్వాస్పత్రుల్లో చికిత్స పొందారు. వీరు నిరుపేదలు కావడంతో సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోగా చెక్కులు మంజూరయ్యాయి. లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ పేదల ఆరోగ్యానికి రక్షగా నిలుస్తున్నామని వెల్లడించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ. 7 కోట్ల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ అందించామని తెలిపారు. ఏ ఒక్కరికీ వైద్య సేవలు దూరం కాకూడదనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. వైద్య రంగానికి వేల కోట్ల రూపాయలు కేటాయించి ప్రభుత్వాస్పత్రులను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రానికి సంజీవనిగా ఉన్న గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో అన్ని విభాగాల్లో పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని



చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం, దాతల సాయంతో ఆధునిక పరికరాలను సమకూర్చామని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఏ సమయంలోనైనా ప్రజలు తనను సంప్రదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో అగస్త్యేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గాలి సతీష్, టీడీపీ క్లస్టర్ ఇన్చార్జి షేక్ జబీర్ తదితరులు పాల్గొన్నారు.